PRGI NO : TGTEL/26/A2002

EDITOR: PEMBI MAHENDHAR

# నవగీతం

NAVAGEETAM DINAPATHRIKA

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 103 | పేజీలు : 8 | మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | వెల : 4/-





## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



- వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే మా లక్ష్యం
- కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తాము వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని వెల్లడి
- సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్

తాము అధికారంలోకి వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని, భూ భారతి తెచ్చామని వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.4.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇనుగుర్తి, దంతాలపల్లి, సీరోలులో తహసీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీతక్క, వేం నరేందర్ రెడ్డి, - మిగతా3లో



## ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

- సీజేపీ నిరసనలపై నిషేధానికి సుప్రీం నిరాకరణ
- సెప్టెంబర్ 5న కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనలపై నిషేధం కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీం నిరాకరణ
- ప్రతిఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడి
- విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఇతర విషయాలతో పాటు ఈ పిటిషన్‌ను కూడా సెప్టెంబర్ 10కి వాయిదా

# క్షణం విశ్రాంతి తీసుకోలేదు

- వెయ్యి రోజులుగా పనిచేస్తూనే ఉన్నా: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రతిపక్ష నాయకుడు పేదల కోసం ఒక్క గంట కూడా పనిచేయలేదు
- ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలి
- ఇందుకోసం జిల్లాల్లో బైక్ ర్యాలీలు, 6న హైదరాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేయాలి
- లేదంటే 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరుకావాలి
- ఎవరేం చేశారో చర్చిద్దాం.. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం
- మూసారాంబాగ్ హైలెవల్ వంతెన ప్రారంభ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్


ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెయ్యి రోజుల్లో తాను ఒక్క క్షణం కూడా విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తున్నానని ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ఈ వెయ్యి రోజుల్లో కనీసం ఒక్క గంటైనా పేదల కోసం పని చేశారా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని మూసారాంబాగ్ హైలెవల్ వంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం నిర్వహించిన సభలో కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సొమ్ముతో ఫాంహౌస్‌లో పడుకుంటే సరిపోతుందా అని మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్.. కొడుకు, అల్లుడు, కుటుంబ సభ్యులను మంత్రులు, ఎంపీలుగా చేసుకున్నారని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తన - మిగతా3లో



## నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం

- ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు
- ఇండియన్ నేవీలోకి అధికారికంగా చేరిన నిపుణ్ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్
- సముద్ర గర్భంలో క్లిష్టమైన ఆపరేషన్లకు పెరిగిన బలం
- సబ్‌మెరైన్ల రెస్క్యూలోనూ కీలకం
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెరిగిన నేవీ సామర్థ్యం

## దేశంలో మళ్లీ వరుణుడి బీభత్సం



- తెలుగు రాష్ట్రాలకు వర్షాల హెచ్చరిక
- ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు పలు రాష్ట్రాల్లో వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం, చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

## రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు




- నిబంధనలు సడలించే యోచనలో కేంద్ర ప్రభుత్వం!
- త్వరలో రక్షణ రంగంలోనూ విదేశీ పెట్టుబడుల ప్రవాహం
- నిబంధనల్ని సడలించే యోచనలో కేంద్రం ఉన్నటు విశ్వసనీయ వర్గాల సమాచారం
- 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 3 లక్షల కోట్లను చేరుకోవడమే లక్ష్యం!

# విదేశీ విద్య కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



- హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ క్యాంపస్‌లు
- లండన్, యూఎస్ యూనివర్సిటీలతో ఒప్పందాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- హైదరాబాద్‌లో విదేశీ వర్సిటీల క్యాంపస్‌ల ఏర్పాటుకు చర్యలకు నిర్దేశం
- గ్లోబల్ సమ్మిట్‌లో విద్య, క్రీడా సంస్థలపై ట్రాక్ ఏర్పాటుకు సూచన

హైదరాబాద్

హైదరాబాద్‌కు ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు రాబోతున్నాయి. అమెరికా, లండన్ వెళ్లకుండా మహానగరం నుంచే విదేశీ విద్య చదివే అవకాశం రానుంది. ఇటీవల లండన్, అమెరికా పర్యటనలో ప్రభుత్వం పలు యూనివర్సిటీలతో ఎంవోయూ చేసుకుంది. విదేశీ విద్యా సంస్థలతో ఒప్పందాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వివిధ యూనివర్సిటీలతో జరిగిన ఒప్పందాలు, చర్చలను అధికారులు సీఎంకు వివరించారు. అమెరికాలోని ప్రముఖ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, ఇంగ్లండ్‌లోని 17 స్వతంత్ర విద్యాసంస్థల సమాఖ్య, యూనివర్సిటీ ఆఫ్ లండన్... భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నాయి. నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. లండన్ స్కూల్ ఆఫ్ - మిగతా3లో



## మలేరియాపై భారత్ భారీ విజయం

- 10 ఏళ్లలో 80 శాతం తగ్గిన కేసులు..
- పదేళ్లలో 80 శాతం తగ్గిన మలేరియా కేసులు
- 80 శాతం తగ్గిన మలేరియా మరణాలు
- 155 నుంచి 33కు తగ్గిన సమస్యాత్మక జిల్లాలు
- 160 జిల్లాల్లో నమోదు కాని స్థానిక కేసులు
- 33 జిల్లాల్లోనే 64 శాతం కేసులు నమోదు



## ఫిర్యాదు చేయలేం.. కొత్త ఓటరుగా నమోదు చేసుకోలేం

- అందుబాటులో లేని 6, 7, 8 ఫారాలు
- ప్రింటింగ్ బాధ్యతలు ఈఆర్వోలకు
- పట్టించుకోని యంత్రాంగం
- మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్‌లో చేసుకోవాలంటూ సూచనలు
- పత్రాలు అందుబాటులో లేక ఓటర్ల ఇక్కట్లు
- ఆదేశాలు జారీ చేసినా అంతంతే

హైదరాబాద్

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో నోటీసులు, ఫిర్యాదులు, అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పునకు కావాల్సిన ఫారాలు 6, 7, 8 అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతి పోలింగ్ బూత్ అధికారి (బీఎల్‌వో) వద్ద ఈ పత్రాలను ఉంచాలని ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేసినా కూడా ఇది ఎక్కడా అమలు కావడం లేదు. నోటీసులతో పాటు ఇతర ఫారాల ప్రింటింగ్ బాధ్యతలను జిల్లాల వారీగా ఆయా జిల్లా ఎన్నికల అధికారులకు (డీఈవోలకు) రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయం - మిగతా3లో

నవగీతం
తెలుగు దినపత్రిక
మంగళవారం
1 సెప్టెంబర్ 2026

# దేశంలో మళ్లీ వరుణుడి బీభత్సం

దేశవ్యాప్తంగా నైరుతి రుతపవనాలు మరోసారి చురుగ్గా మారాయి. ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ మొదటి వారంలో పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, రుతుపవన ద్రోణి, అరేబియా సముద్రం నుంచి వీస్తున్న తేమతో కూడిన గాలుల ప్రభావంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిసే పరిస్థితులు ఏర్పడ్డాయి. తూర్పు, ఉత్తర భారతంతోపాటు పశ్చిమ కనుమల ప్రాంతాల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది.

### ఉత్తర భారతంలో వర్షాలు

దిల్లీ, హరియాణా, చండీగఢ్?, పంజాబ్, పశ్చిమ ఉత్తర్?ప్రదేశ్ ప్రాంతాల్లో ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 1వ తేదీన అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తర్?ప్రదేశ్?లో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు విస్తారంగా వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ రాజస్థాన్‌లో సెప్టెంబర్ 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హిమాలయ ప్రాంతాల్లో వర్షాలతోపాటు కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా, చమోలీ, రుద్రప్రయాగ్, హరిద్వార్, నైనితాల్ తదితర ప్రాంతాల్లో ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీన వరకు వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం ఉండొచ్చని అధికారులు హెచ్చరించారు. హిమాచల్ ప్రదేశ్?లోని కూడా ఇదే పరిస్థితి కొనసాగనుంది. శిమ్లా సహా పలు ప్రాంతాల్లో సెప్టెంబర్ 3వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్ముకశ్మీర్?లోని రాజౌరీ, బారాముల్లా, కుప్వారా తదితర ప్రాంతాల్లో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. కొండప్రాంతాల్లో వరుసగా వర్షాలు కురిస్తే నేల బలహీనమై కొండచరియలు విరిగిపడే ప్రమాదం పెరుగుతుంది. ఆకస్మిక వరదలు, రహదారుల మూసివేత వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.



### దక్షిణాదిలో కూడా వర్షాలు

దక్షిణ భారతంలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షాలు కురవనున్నాయి. కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ, ఉత్తర-దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణలోని సెప్టెంబర్ 5వ తేదీన వరకు అక్కడకక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. కేరళ, మహే, లక్షద్వీప్?లో వారమంతా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి.

### మధ్య భారతంలో భారీ వర్షాలు

మధ్య భారతంపై కూడా వర్ష ప్రభావం కొనసాగనుంది. పశ్చిమ మధ్యప్రదేశ్?లో సెప్టెంబర్ 5వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు మధ్యప్రదేశ్?, విదర్భ ప్రాంతాల్లో కూడా వర్షాలు పడొచ్చని ఐఎండీ తెలిపింది. ఛత్తీస్?గఢ్?లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం ఉండటంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మండ్లా, సత్నాలోని చిత్రకూట్? ప్రాంతాల్లో వరద పరిస్థితులు కనిపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### తూర్పు భారత్‌లో వానల జోరు

రానున్న రోజుల్లో భారీ వర్షాలకు తూర్పు భారత్ ప్రధాన కేంద్రంగా మారనుంది. ఒడిశాలో ఆగస్టు 31వ తేదీన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఝార్ఖండ్?లో సెప్టెంబర్ 2వ తేదీ వరకు విస్తారంగా వర్షాలు పడొచ్చు. బిహార్?లో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంగా పరివాహక బంగాల్?లో సెప్టెంబర్ 5వరకు వానలు కొనసాగే ఛాన్స్ ఉంది. సిక్కింలో సెప్టెంబర్ 2 వరకు వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

లిఈశాన్య భారత్?లో కూడా రానున్న రోజుల్లో తడి వాతావరణం కొనసాగనుంది. అరుణాచల్?ప్రదేశ్?, అసోం, మేఘాలయ, నాగాలాండ్?, మణిపుర్?, మిజోరం, త్రిపురలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చు.

### పశ్చిమ భారత్?లో ఇలా!

కొంకణ్, గోవా ప్రాంతాల్లో ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. మధ్య మహారాష్ట్రలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వానలు పడొచ్చు. కొన్ని ప్రాంతాల్లోనూ అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడొచ్చు. అయితే గుజరాత్‌లో వర్షపాతం మాత్రం అసమానంగా ఉంది. రాష్ట్రంలోని 34 జిల్లాల్లో 11 జిల్లాలు దాదాపు 50 నుంచి 51 శాతం వర్షపాతం లోటును ఎదుర్కొంటున్నాయి. ఆగస్టులో గుజరాత్‌కు 96.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నాలుగు రుతుపవన నెలల్లో ఇదే అత్యధికమైనప్పటికీ, ఇటీవలి సంవత్సరాలతో పోలిస్తే ఆగస్టు వర్షపాతం తక్కువగానే ఉంది.

### మత్స్యకారులకు హెచ్చరిక

బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో కొన్ని ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్, శ్రీలంక పరిసరాలు, అండమాన్ సముద్రం, పశ్చిమ బంగాల్? తీర ప్రాంతాల్లో అలలు ఉధృతంగా ఉండొచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు

భారత్‌లో రక్షణ తయారీ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్పుల దిశగా ఆలోచిస్తోంది. రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సడలించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయంపై డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (ఛ్రా××) సంబంధిత పరిశ్రమల భాగస్వాములతో సంప్రదింపులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం చూస్తే రక్షణ రంగంలో 74 శాతం వరకు ఎఫ్‌డీఐని ఆటోమేటిక్ రూట్‌లో అనుమతిస్తున్నారు. అంటే దీని కోసం ఎలాంటి ముందస్తు అనుమతులు అవసరం లేదు. 74 శాతానికి మించి విదేశీ పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం భారత్‌కు అందే అవకాశం ఉన్న సందర్భాల్లో ఈ మార్గం ద్వారా పెట్టుబడులకు అనుమతి ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న విధానాన్ని మరింత సులభతరం చేయాలా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. ఈ అంశంపై వివిధ వర్గాలతో చర్చలు జరుగుతున్నాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. 'కొంత మేర నిబంధనలను సడలించే అంశం కేంద్రం పరిశీలనలో ఉంది.' అని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ప్రస్తుతం రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు హోం మంత్రిత్వ శాఖ నుంచి సెక్యూరిటీ క్లియరెన్స్ ఉండాలి. ఇంకా రక్షణ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు లోబడి ఉండాలి. అయితే రక్షణ రంగానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల పరిమాణం ఇతర కీలక తయారీ రంగాలతో పోలిస్తే ఇంకా తక్కువగానే ఉంది. ఈ




నేపథ్యంలోనే ఎఫ్‌డీఐ నిబంధనల్ని మరింత సులభతరం చేయడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలను భారత్‌కు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### పెరిగిన రక్షణ రంగ బడ్జెట్- ఎగుమతుల్లో ప్రైవేట్ కంపెనీల హవా

2020 ఏప్రిల్ నుంచి 2026 మార్చి మధ్య కాలంలో భారత రక్షణ పరిశ్రమలు 32.39 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలను ఆకర్షించాయి. దేశీయంగా మేక్ ఇన్ ఇండియాలో భాగంగా రక్షణ తయారీని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరుస చర్యలు చేపట్టింది. ముఖ్యంగా బడ్జెట్ కేటాయింపుల్ని భారీగా పెంచింది. 2013-14లో రూ. 2.53 లక్షల కోట్లుగా ఉన్న రక్షణ రంగ బడ్జెట్, 2026-27 నాటికి ఏకంగా రూ. 7.85 లక్షల కోట్లకు చేరుకుంది. దీనికి తగ్గట్లుగానే ఎగుమతులు కూడా రికార్డు స్థాయిలో పెరిగాయి. 2013-14 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల విలువ రూ. 686 కోట్లుగా ఉండగా, ఇది 2025-26 నాటికి రూ. 38,424 కోట్లకు చేరుకోవడం విశేషం. మరోవైపు 2025-26 ఎగుమతుల్లో చూస్తే ప్రైవేట్ రంగ కంపెనీల వాటా 45.16 శాతంగా ఉంది. దీని విలువ రూ. 17,353 కోట్లుగా ఉంది. రక్షణ రంగ ప్రభుత్వ సంస్థల (ఛ్రాఖ) వాటా 54.84 శాతం. దీని విలువ రూ. 21,071 కోట్లు.

### 2029 నాటికి భారీ లక్ష్యాలు- రూ. 50 వేల కోట్ల విలువైన ఎగుమతులు!

రక్షణ ఉత్పత్తుల తయారీ, ఎగుమతులను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించింది. భారతదేశం 2029 నాటికి రక్షణ రంగంలో ఏటా రూ. 3 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని సాధించాలని ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో రూ. 50 వేల కోట్ల విలువైన ఎగుమతులను చేరుకోవడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతోంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు దేశీయ తయారీతో పాటు విదేశీ పెట్టుబడులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా రాబోయే ఎఫ్‌డీఐ సడలింపులు ఈ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఖీణ× నిబంధనల్లో ప్రతిపాదిత సడలింపులు అమల్లోకి వస్తే అంతర్జాతీయ రక్షణ సంస్థలకు భారత్‌లో తయారీ యూనిట్లు, సాంకేతిక భాగస్వామ్యాలు, జాయింట్ వెంచర్లు ఏర్పాటు చేసేందుకు మరింత అవకాశం లభిస్తుంది. దీంతో మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

సెప్టెంబర్ 5న కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనలపై నిషేధం కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీం కోర్టు సోమవారం నిరాకరించింది. అత్యవసరంగా జోక్యం చేసుకోవాలంటూ దాఖలైన పిల్‌పై ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణ ప్రభుత్వం, పోలీసుల బాధ్యత అని పేర్కొంది. ఈ ప్రదర్శన ఏదైనా అవాంఛనీయ ఘటనకు దారితీస్తుందని భావించడానికి ఈ దశలో ఎటువంటి కారణం లేదని అభిప్రాయపడింది. నీట్ నిరసనల సమయంలో పోలీసుల హింస ఆరోపణలను పరిశీలించేందుకు తాము ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి విచారణ కమిటీకి తన పిటిషన్‌ను సమర్పించాలని పిటిషనర్‌కు సూచించింది. విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఇతర విషయాలతో పాటు ఈ పిటిషన్‌ను కూడా సెప్టెంబర్ 10కి వాయిదా వేసింది.

"ఇప్పటికైతే, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ప్రవర్తిస్తారని మేము భావిస్తున్నాం. ప్రస్తుతం ఏదైనా అవాంఛనీయ ఘటన జరుగుతుందని భావించడానికి బలమైన పరిస్థితులు ఏవీ లేవు. శాంతిభద్రతలను కాపాడటం వారి బాధ్యత. ఏది చట్టవిరుద్ధమో, ఏది అనుమతించేదో చెబుతూ శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత అమలు చేసే ఏజెన్సీకి ఉంది. వారు ఆ పరిధిలోనే వ్యవహరిస్తారని మేము ఆశిస్తున్నాం. ఇరుపక్షాలు దేశ చట్టాన్ని గౌరవిస్తాయి. దానికి అనుగుణంగా ప్రవర్తిస్తాయని, పాటిస్తాయని మేము ఆశిస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో పాటు దీనిని కూడా జాబితాలో చేర్చండి. సెప్టెంబర్ 10న విచారణ జరపాలి." అని ధర్మాసనం పేర్కొంది.

రిటైర్డ్ దిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ఇండియా గేట్, సెంట్రల్ విస్టా, సమీప ప్రాంతాలతో సహా భద్రతాపరంగా సున్నితమైన ప్రదేశాల్లో పెద్ద ఎత్తున జన సమీకరణ, ర్యాలీ, ప్రదర్శన కోసం ఇచ్చే ఏ బహిరంగ పిలుపుపైనా, నిర్వాహకులు ముందుగా అవసరమైన అనుమతులు పొందే వరకు చర్యలు తీసుకోరాదని ఆదేశించాలని కోరారు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ముగిసే వరకు లూటియన్స్ దిల్లీలో ప్రతిపాదిత నిరసనలను నియంత్రించాలని, వాయిదా వేయాలని లేదా తగిన విధంగా మార్చాలంటూ కూడా ఈ పిటిషన్‌లో కోరారు. సదస్సు సమయంలో దిల్లీలో అంతర్జాతీయ ప్రముఖులు, మీడియా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద జూలై 20న జరిగిన నిరసన సందర్భంగా గాయపడిన పోలీసు సిబ్బందికి నష్టపరిహారం చెల్లించాలని, అలాగే బాధ్యుల నుంచి ప్రభుత్వ ఆస్తి నష్టాన్ని తిరిగి రాబట్టాలని కూడా ఈ పిటిషన్‌లో కోరారు.



"వారి డిమాండ్ ఏమిటి? అది అంత అత్యవసరమా? ఖీ×=లో పేర్లు ఉన్నవారిని అరెస్టు చేయడానికి పోలీసులు ఏమైనా దాడులు చేస్తున్నారా?. లేదు కదా!. కాబట్టి, కాక్రోచ్ జనతా పార్టీ కోరుతున్న విషయాలు వారికి ముఖ్యమైనవి కావచ్చు. కానీ దీ=×జూ సదస్సు ముగిసే వరకు మరో 10 రోజులు వేచి ఉండి, ఆ తర్వాత ప్రభుత్వాన్ని సంప్రదించలేరా? ప్రభుత్వం అనుమతించకపోతే, వారు అత్యవసర విచారణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు కదా." అని పిటిషనర్ కోరారు.

పరీక్షా పత్రం లీక్ వ్యవహారంపై జూలైలో జరిగిన నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకుంటామన్న హామీని కేంద్రం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ సెప్టెంబర్ 5న ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జజీూ ప్రకటించింది. ఈ ఏడాది ప్రారంభంలో చీజుజు రద్దు, తదనంతర రీ-టెస్ట్ పరిణామాల వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలు, అలాగే జూలై నెలలో జరిగిన ఆందోళనల సమయంలో పోలీసుల దుశ్చర్యలకు గురైన వారు ఇందులో పాల్గొననున్నారు. సీజేపీ ర్యాలీ ప్రణాళికలను ప్రకటించినప్పటికీ, ఇండియా గేట్ నుంచి దిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఊరేగింపు కోసం తమకు ఎలాంటి విజ్ఞప్తి అందలేదని నగర పోలీసులు చెప్పారు.

### నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం




భారత నౌకాదళ అమ్ములపొదిలోకి మరో అత్యాధునిక స్వదేశీ అస్త్రం వచ్చి చేరింది. డీప్‌సీ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్ ఐఎన్ఎస్ నిపుణ్ ఇండియన్ నేవీలో జలప్రవేశం చేసింది. విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ సంస్థ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని నిర్మించింది. సముద్ర జలాల్లో సరికొత్త సవాళ్లు ఎదురవుతున్న ప్రస్తుత తరుణంలో ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు చేయగల నిపుణ్ రాకతో ఇండియన్ నేవీ సామర్థ్యం మరింత పటిష్టమైంది. డీప్‌సీ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్-ఋాం ఐఎన్ఎస్ నిపుణ్ ముంబయి నావల్ డాక్‌యార్డులో అధికారికంగా ఇండియన్ నేవీలో కమిషన్ అయింది. నౌకాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ సమక్షంలో ఈ నౌక జల ప్రవేశం చేసింది. భారత నౌకాదళంలో చేరిన ఈ తరహా రెండో డీప్-సీ డైవింగ్ వెస్సెల్ ఇదే కావడం విశేషం. విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ స్వదేశీ ఈ నౌకను నిర్మించింది. 120 మీటర్ల పొడవుతో ఉన్న నిపుణ్ 10,500 టన్నుల బరువు మోసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సముద్రగర్భంలో 300 మీటర్ల లోతువరకు డైవింగ్ ఆపరేషన్లకు ఇది నిరంతర మద్దతు ఇవ్వగలదు. నిపుణ్ కమిషనింగ్‌లో పాల్గొన్న సందర్భంగా భారత నౌకాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్ర గర్భంలో నిపుణ్ 300 మీటర్ల లోతు వరకు డైవింగ్ ఆపరేషన్లకు నిరంతర మద్దతు ఇవ్వగలదని ఆయన వివరించారు. సముద్రజలాల్లో ఎదురయ్యే ముప్పు స్వభావం నిరంతరం మారుతోందని, సరికొత్త రూపాల్లో క్లిష్టమైన సవాళ్లు వచ్చిపడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సంక్షోభాలను ఎదుర్కోవడంలో స్వదేశీ నౌకల చేరిక ఎంతో కీలకమని నేవీ చీఫ్ పేర్కొన్నారు. "మనం ఈ రోజు గణనీయమైన వ్యూహాత్మక మార్పుల కాలంలో జీవిస్తున్నాం. సముద్ర వాతావరణం అంతకంతకూ వివాదాస్పదంగా మారుతోంది. అందులోని ముప్పు అంచనాలు నిరంతరం మారుతూ, కొత్త రకాల సవాళ్లు, సంక్లిష్టతల రూపంలో వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో మన దేశం ఎదుర్కోగల ముప్పుల కచ్చితమైన స్వరూపాన్ని అంచనా వేయడం ఎల్లప్పుడూ సాధ్యం కాకపోవచ్చు. కానీ మనం కచ్చితంగా చేయగలిగేది ఏమిటంటే, మనం ఊహించిన ముప్పులకు సిద్ధంగా ఉండటం. అవి ఎక్కడ, ఎప్పుడు తలెత్తినా వాటిని సమర్థంగా, సకాలంలో ఎదుర్కోవడానికి వీలు కల్పించే విశ్వసనీయమైన సామర్థ్యాన్ని నిర్మించుకోవడం."

ఈ నౌక వెస్ట్రన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో పశ్చిమ తీరంలో మోహరించి ఉంటుందని నేవీ చీఫ్ అడ్మిరల్ స్వామినాథన్ వెల్లడించారు. "పశ్చిమాసియా అల్లకల్లోలంగా ఉండటం, ప్రపంచ సముద్ర మార్గాలు ముప్పునకు గురికావడం, ఈ ప్రాంతంలోని దేశాలు వేగంతో తిరిగి ఆయుధాలు సమకూర్చుకుంటున్న నేపథ్యంలో పశ్చిమ సముద్ర తీరం వెంబడి మనం ఎదుర్కొనే అన్ని సవాళ్లను ఎదుర్కోవడానికి వెస్ట్రన్ నేవల్ కమాండ్ ముందంజలో కొనసాగుతుంది. ముఖ్యంగా జలాంతర్గామిని రక్షించడం అనేది ఒక కీలకమైన రంగం. ఇక్కడ సన్నద్ధతలో జాప్యానికి చాలా తక్కువ ఆస్కారం ఉంటుంది. ఋా=ఎని ఎక్కించుకుని, నడపగల నిపుణ్ సామర్థ్యం. మనదైనా లేదా భాగస్వామ్య నౌకాదళానికి చెందినదైనా, ప్రమాదంలో ఉన్న జలాంతర్గామికి సహాయం చేసే మన సామర్థ్యాన్ని గణనీయంగా విస్తరిస్తుంది." అని నౌకాదళ అధిపతి అన్నారు. 9,000 టన్నుల బరువు గల ఈ నౌక, శాచురేషన్‌తో సహా ప్రత్యేక సామర్థ్యాలతో కూడి ఉంది. ఐఎన్ఎస్ నిపుణ్‌లో సముద్రపు అడుగుభాగంలో పనిచేసే డైవర్ల కోసం అత్యాధునిక డైవింగ్ సిస్టమ్స్, నావిగేషన్, ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలతోపాటు వైద్య సహాయ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ప్రమాదంలో చిక్కుకున్న జలాంతర్గాములను అత్యంత వేగంగా కాపాడే రాపిడ్ రెస్క్యూ సామర్థ్యం దీని సొంతం. విపత్తు సహాయక చర్యల్లోనూ ఇది కీలక పాత్ర పోషిస్తుంది. నిపుణ్ రాకతో హిందూ మహాసముద్ర ప్రాంతం-×ూ=లో భారత నేవీ ఆపరేషనల్ సామర్థ్యం మరింత పటిష్టమైంది.

### మలేరియాపై భారత్ భారీ విజయం



మలేరియాపై పోరాటంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. 2015 నుంచి 2025 మధ్య మలేరియా కేసులు, మరణాలు దాదాపు 80 శాతం తగ్గాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించిన గణాంకాల్లో ఈ విషయం స్పష్టమైంది. ఇదే సమయంలో మలేరియా తీవ్రత ఎక్కువగా ఉన్న జిల్లాల సంఖ్య 155 నుంచి 33కు తగ్గింది. 2022 నుంచి 2025 మధ్య 160 జిల్లాల్లో ఒక్క స్థానిక మలేరియా కేసు కూడా నమోదు కాలేదు. మలేరియాను 2030 నాటికి దేశంలో నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రం చర్యలు ముమ్మరం చేస్తోంది. అయితే దేశంలో మలేరియా పూర్తిగా కనుమరుగైపోలేదు. ప్రస్తుతం మిగిలిన కేసుల్లో ఎక్కువ భాగం కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయి. 2025లో మలేరియా కేసుల్లో 64 శాతం, మరణాల్లో 54 శాతం 33 జిల్లాల్లోనే నమోదయ్యాయి. మలేరియా తగ్గుదలకు అనేక కారణాలు ఉన్నాయి. మెరుగైన నిఘా వ్యవస్థ, త్వరగా వ్యాధి నిర్ధారణ, సకాలంలో చికిత్స, దోమల నియంత్రణ చర్యలు కీలకంగా పనిచేశాయి. దోమతెరలు, ఇళ్లలో క్రిమిసంహారక మందుల పిచికారీ వంటి చర్యలను విస్తృతంగా చేపట్టారు. అధిక వ్యాప్తి ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అయితే మారుమూల అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ ఇప్పటికీ సవాలుగానే ఉంది. ఒడిశా, ఈశాన్య రాష్ట్రాలు, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వంటి ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. మలేరియా నిర్మూలనలో 'టెస్ట్, ట్రీట్, ట్రాక్' విధానానికి కేంద్రం ప్రాధాన్యం ఇస్తోంది. జ్వరం వచ్చిన ప్రతిసారీ మలేరియా పరీక్ష చేయడం, వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించడం కీలకం. కేసులు తగ్గుతున్న కొద్దీ నిఘా మరింత కచ్చితంగా ఉండాలని కేంద్రం సూచిస్తోంది. 2015లో సుమారు 11.7 లక్షలుగా ఉన్న మలేరియా కేసులు 2022 నాటికి 1.8 లక్షలకు తగ్గాయి. తాజాగా 33 జిల్లాల్లోనే సమస్య అధికంగా ఉండటం భారత్ సాధించిన పురోగతిని చూపిస్తోంది. అయితే ఈ ప్రాంతాల్లో వ్యాప్తిని అడ్డుకోవడంతో పాటు కేసులు మళ్లీ పెరగకుండా నిరంతర చర్యలు అవసరం. 2030 మలేరియా నిర్మూలన లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇదే కీలకం.

నవగీతం
తెలుగు దినపత్రిక
మంగళవారం
1 సెప్టెంబర్ 2026

# క్షణం విశ్రాంతి తీసుకోలేదు

-మొదటిపేజీ తరువాయి

కుటుంబం నుంచి ఒక్కరైనా ఉన్నారా అని నిలదీశారు. కేసీఆర్ పాలనలో కొందరు కలిసి రూ. లక్ష కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు ఈ వెయ్యి రోజుల్లో వేతనంగా రూ. 1.24 కోట్లు, వాహనాలు, సెక్యూరిటీ, ఇతర మౌలిక సదుపాయాల కోసం మరో రూ. 21 కోట్లు ఖర్చు చేశామని సీఎం వివరించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగైనా ఏడాదిపాటు విధులకు హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారని.. మరి ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్‌ను ఏం చేయాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వాలు విఫలమవడం చూస్తాం కానీ.. ఇక్కడ ప్రతిపక్ష నాయకుడే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో మండలాలు, జిల్లా కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 6న ఇందిరా పార్క్ వద్ద కేసీఆర్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టాలని.. 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు ధైర్యముంటే కేసీఆర్ వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. పదేళ్లలో కేసీఆర్ ఏం చేశారో వెయ్యి రోజుల్లో తాను ఏం చేశానో చర్చిద్దామన్నారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు దక్కలేదనే అక్కసుతోనే తన వెయ్యి రోజుల పాలనను వైఫల్యమంటున్నారని.. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలన్నింటినీ తాము కొనసాగిస్తున్నామని సీఎం గుర్తుచేశారు.

### విధ్వంసం నుంచి వికాసం వైపు..

విధ్వంసమైన తెలంగాణను ఒక్కొక్కటిగా కూడదీసుకుంటూ వికాసం వైపు నడిపిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వెయ్యి రోజుల పాలనలో ఎన్నో సంస్కరణలు తెచ్చి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 27.50 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని.. ప్రభుత్వ బడుల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టే పరిస్థితిని ఎవరూ ఊహించి ఉండరన్నారు. గత పదేళ్లలో గ్రూప్--1, 2, 3, 4 పరీక్షలతోపాటు పోలీసు, ఉపాధ్యాయ, వైద్య, నర్సింగ్ తదితర ఏ శాఖలోనూ ప్రభుత్వ నియామకాలు చేపట్టలేదని సీఎం రేవంత్ ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల వ్యవధిలోనే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని స్పష్టం చేశారు. తెలంగాణలో అప్పుల్లేని రైతులు ఉన్నారని నీతి ఆయోగ్ చెబుతోందని సీఎం అన్నారు.

### టిమ్స్ ఆసుపత్రులకు ప్రముఖుల పేర్లు..

రాష్ట్రంలోని టిమ్స్ ఆసుపత్రులకు ప్రముఖ తెలంగాణ నేతల పేర్లు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.



ఇందులో భాగంగా సనత్‌నగర్ టిమ్స్‌కు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పేరు, అల్వాల్ టిమ్స్‌కు టి. అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, వరంగల్ టిమ్స్‌కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెడుతున్నట్లు వెల్లడించారు. పేదల వైద్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని.. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందిస్తూ, గత 30 నెలల్లో పేదల ఆరోగ్యం కోసం రూ. 5,200 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. కేసీఆర్ తన పాలనలో కూలిపోయే దశలో ఉన్న ఉస్మానియా ఆసుపత్రిని కూడా కొత్తగా నిర్మించాలనే ఆలోచన చేయలేదని, ఏనాడైనా పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన భావించారా అని ప్రశ్నించారు.

### వారంతా నా కుటుంబ సభ్యులే

'ఉద్యోగ సంఘాలు నన్ను బెదిరిస్తున్నాయి.. కాదు కాదు, వారంతా నా కుటుంబ సభ్యులే. వారి సమస్యలను నేను పూర్తిగా అర్థం చేసుకుంటా'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత 32 నెలల పాలనలో ఏ ఒక్క నెలైనా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వకుండా ఆపేశానేమో ఉద్యోగులంతా ఆలోచించాలని కోరారు. 'ఒకప్పుడు చెక్కులు బౌన్స్ అవుతున్నాయని, సిబిల్ స్కోర్ పడిపోతోందని ఉద్యోగ సంఘాల నేతలే చెప్పారు. కానీ 2024 జనవరి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తారీఖునే వేతనాలు ఇస్తున్నాం. ఆనాడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలకోసారి ఇచ్చే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ప్రతి నెలా 5వ తేదీలోపే వేతనాలు జమ అవుతున్నాయి. అధికారులు ఎక్కడైనా అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని కూడా చెప్పాను'అని సీఎం స్పష్టం చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచడంతో, వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ భారం 2024 నుంచే తనపై పడిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం నెలకు వెయ్యి మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండగా, ఒక్కో ఉద్యోగికి సుమారు రూ.50 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల వరకు చెల్లించాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 8 వేల కోట్ల బకాయిలను వదిలి వెళ్లినా ఉద్యోగుల బాధలను చూసి మిగతా పనులన్నీ పక్కన పెట్టి వంద రోజుల్లోనే రూ.6 వేల కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను విడుదల చేశామని సీఎం గుర్తుచేశారు. గత ప్రభుత్వం పీఆర్సీ ఇవ్వకపోయినా తాము ఇచ్చామని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రతా కార్డులు లేకపోతే నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు వాటిని పునరుద్ధరించామని చెప్పారు.ఆర్టీసీ కార్మికులను ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం కింద గత 32 నెలల్లో ఆర్టీసీకి రూ. 11 వేల కోట్లు చెల్లించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యేలు వెంకటేశ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, శ్రీగణేష్, నవీన్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు.

# 100 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టేడియం


**హైదరాబాద్ :** హైదరాబాద్ క్రీడా రంగంలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ స్టేడియంలో 1.32 లక్షలకుపైగా ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉండేలా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా ఉన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంతో పోటీ పడనుంది.ఈ భారీ స్టేడియాన్ని రంగారెడ్డి జిల్లాలోని ముచ్చెర్ల సమీపంలోని భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో హైదరాబాద్‌కు కీలక పట్టణ విస్తరణ కేంద్రంగా మారనున్న ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే ప్రణాళికల్లో భాగంగా ఈ స్టేడియాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారి మార్గాలతో అనుసంధానం ఉండేలా ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నారు. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభంగా చేరుకునే విధంగా కనెక్టివిటీని అభివృద్ధి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం.స్టేడియం నిర్మాణానికి సంబంధించిన పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్‌లో శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తుది తేదీ, నిర్మాణ సంస్థ, పూర్తి ప్రాజెక్ట్ షెడ్యూల్ వంటి అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ప్రభుత్వం



భూమిని సమకూర్చనుండగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్మాణం, నిర్వహణకు నిధులు సమకూర్చే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ మోడల్‌పై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. క్రికెట్ స్టేడియంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. భారీ అంతర్జాతీయ మ్యాచ్‌లు, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించగల సామర్థ్యంతో స్టేడియం ఏర్పడితే హైదరాబాద్‌కు క్రీడా పర్యాటకం, అంతర్జాతీయ ఈవెంట్ల పరంగా మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉంది.

# 40 కోట్ల టెండర్‌కు రెండున్నర కోట్ల అమ్యామ్యాలు...

**హైదరాబాద్ :** వడ్డించేవాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్న పర్వాలేదు. ఈ సామెతను గడిచిన కొన్ని సంవత్సరాలుగా మహిళ ఐఏఎస్ అధికారి నిజం చేసి చూపిస్తున్నారు. చూపించడమే కాదు దర్జాగా కోట్లను తన ఖాతాలో వేసుకుంటున్నారు. ఇదంతా కూడా వాట్సప్ కాల్ ద్వారా ఆమె చేసి చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ శాఖలో ఆ మహిళా అధికారి కీలకంగా ఉండేవారు. గతంలో ఆమె తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరుపొందిన జిల్లాకు కలెక్టర్ గా వ్యవహరించారు. ఆ తర్వాత ఆమె ఒక శాఖలో కీలక అధికారిగా పనిచేస్తున్నారు. ఈ శాఖలో రకరకాల అభివృద్ధి పనులు జరుగుతూ ఉంటాయి. గతంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక సంస్థకు ఆమె కాంట్రాక్టు కట్టబెట్టారు. ఏకంగా 40 కోట్ల టెండర్ ఆ సంస్థకు అందే విధంగా చూశారు. అప్పటినుంచి ఆ సంస్థ ఆధిపతులకు.. ఆ మహిళ ఐఏఎస్ అధికారికి ఫెవికాల్ సంబంధం ఏర్పడింది. ఆ అధికారికి.. కంపెనీకి మధ్య వ్యవహారాలు చక్కబెట్టడానికి ఒక ఏడి స్థాయి అధికారి పనిచేసేవారు. గులాబి పార్టీ..




ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో ఎవరు ఉన్నా సరే ఆ శాఖకు సంబంధించిన కాంట్రాక్ట్ మొత్తం ఆ కంపెనీకి దక్కుతుంది. పైగా ఎటువంటి నిబంధనలు పాటించే అవకాశం లేకుండానే ఆ మహిళా అధికారి ఆ సంస్థకు టెండర్ దక్కే విధంగా చూస్తుంటారు.ప్రభుత్వ మారినప్పటికీ.. అధికారులు మారినప్పటికీ ఆ మహిళ ఐఏఎస్ అధికారి మాత్రం ఆ శాఖలోనే ఉంటారు. పైగా ఆ కంపెనీకి మాత్రమే కాంట్రాక్ట్ దక్కే విధంగా చూస్తుంటారు. ఇలా కాంట్రాక్ట్ దక్కేలా చూసినందుకు ఆ కంపెనీ ఆ మహిళా అధికారికి ఏకంగా 2.5 కోట్లు చెల్లించినట్టు తెలుస్తోంది. రెండు విడతలుగా అది కూడా నగదు రూపంలో ఆ మహిళ అధికారికి ఆ కంపెనీ నిర్వాహకులు ఇచ్చినట్టు సమాచారం. అయితే ఇదంతా కూడా కేవలం వాట్సాప్ కాల్ ద్వారా జరిగిపోవడం మరింత విశేషం. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ. ఆ మహిళా అధికారి ఆ శాఖలో ఉంటుంటారు. ఆమెను బదిలీ చేసే సాహసం ఏ ప్రభుత్వం కూడా చేయదు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవినీతిని రూపుమాపడానికి ప్రయత్నాలు చేస్తోంది. అవినీతి అధికారులను అరెస్ట్ చేయిస్తుంది. వారి ఆస్తులను బయటపెడుతున్నది. అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నది. అయినప్పటికీ ఇటువంటి మహిళా అధికారులు ఏమాత్రం భయం లేకుండా సంపాదిస్తున్నారు అంటే వారి వెనుక బలమైన అండ ఉందని అర్థం. మరి ఇటువంటి అండలను ఏ విధంగా తొలగిస్తారు.. అవినీతి అధికారులను ఏ విధంగా శిక్షిస్తారు అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవాలని విశ్లేషకులు అంటున్నారు.

## విదేశీ విద్య కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

-మొదటిపేజీ తరువాయి

ఎకనామిక్స్, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ ప్రతినిధులతో జరిగిన చర్చలపై చర్చించారు. ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ కూడా హైదరాబాద్‌లో స్వల్పకాలిక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు నిర్వహించేందుకు అంగీకరించింది. ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల సీనియర్ అధికారుల కోసం ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ కోర్సులను జరగనున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ రైజింగ్ బృందం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీ×), లండన్ బిజినెస్ స్కూల్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, ఇంపీరియల్ కాలేజ్ లండన్ ప్రతినిధులతో కూడా చర్చలు జరిపింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో రాష్ట్రంలో సంయుక్త పరిశోధనా కేంద్రాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి.

### భవిష్యత్తులో మరిన్ని ఒప్పందాలు

అమెరికా పర్యటనలో నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీతో పాటు వర్జీనియా టెక్ యూనివర్సిటీ ప్రతినిధులతో సమావేశమై.. పలు కీలక ఒప్పందాలు చేసుకున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్తులో మరిన్ని ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్జీనియా టెక్ రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన, భవిష్యత్తు ఉద్యోగాలకు ఉపయోగపడే విద్యా విధానాలను తీసుకురావడంపై సహకరించనుంది. హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్ ఏర్పాటు కసరత్తును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుతో పాటు.. సర్టిఫికెట్ కోర్సులు, ప్రత్యేక కోర్సులు హైదరాబాద్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యానికి తెలంగాణ రైజింగ్ బృందం పర్యటన పెద్ద బలం ఇచ్చిందని సీఎం అన్నారు. తెలంగాణ యువత, పిల్లలకే కాకుండా దేశంలోని విద్యార్థులకు కూడా ప్రపంచస్థాయి విద్య అందేలా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌కు తానే నాయకత్వం వహించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచస్థాయి విద్యాసంస్థల కోసం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ విద్యాసంస్థలు, క్రీడా సదుపాయాలు రాష్ట్ర అభివృద్ధిపై చూపే ప్రభావంపై ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరిన్ని జీసీసీల రాక : ఇప్పటికే నాలెడ్జ్ ఎకానమీలో కీలక స్థానంలో ఉన్న హైదరాబాద్... గ్లోబల్ నాలెడ్జ్ హబ్ ఏర్పాటైతే మరిన్ని జీసీసీలు, కంపెనీలు వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచస్థాయి విద్యాసంస్థల స్వల్పకాలిక కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను నవంబరు నుంచి ప్రారంభించనున్నట్లు ఎంసీఆర్‌హెచ్ఆర్డీ ఛైర్‌పర్సన్ శాంతికుమారి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌కు అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేస్తామని సీఎం సలహాదారుడు రామకృష్ణారావు తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

బలరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### లేనిపోని విమర్శలు చేస్తున్నారు

తుంగతుర్తి, కేసముద్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేటప్పుడు కులం, మతం, పార్టీ ఏమీ అడగమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామంలో ఓట్లే అడగమని తేల్చి చెప్పారు. అబద్ధాలరావు తమపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు బీఆర్?ఎస్? నేతలను నమ్మరన్నారు. వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే తమ లక్ష్యమన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి, 125 ఏళ్లుగా తెలంగాణలో భూ సర్వే జరగలేదని తెలిపారు. ఎక్కడ కమీషన్లు వస్తాయో అక్కడే పదేళ్ల పాటు పని చేశారని ఆరోపించారు. సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, నిరుద్యోగ యువతకు అండగా ఉన్నామని, ఖాళీ పోస్టులు భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవాడి గుమ్మం వరకు చేరుస్తున్నామని, పదేళ్లు మీరేం చేశారో వెయ్యి రోజుల్లో తాము ఏం చేశామో ప్రజలే చెబుతారని పేర్కొన్నారు.

"మహబూబాబాద్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. పరిపాలన అంటే ఇలా ఉండాలని జనం అనుకుంటున్నారు. పేదోడి కష్టం తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏ ఎన్నిక వచ్చినా ప్రజాప్రభుత్వాన్నే గెలిపిస్తున్నారు. పేదవాడికి అండగా ఉన్నాం కనుకే ప్రతి ఎన్నికలోనూ గెలిపిస్తున్నారు. ఎవరో గగ్గోలు పెడితే మేం పనిచేస్తున్నామని అనుకుంటే అది వారి భ్రమ"

## ఫిర్యాదు చేయలేం..
## కొత్త ఓటరుగా నమోదు చేసుకోలేం

-మొదటిపేజీ తరువాయి

అధికారులు ఇప్పటికే అప్పగించారు.

### ఫారాలు లేవని చెప్పిన అధికారులు

నియోజకవర్గాల వారీగా ఈ ఫారాలను ముద్రించుకోవాలని, ఈ బాధ్యతలను ఎన్నికల నమోదు అధికారులకు (ఈఆర్వోలకు) ఇచ్చారు. ఈఆర్వోలు ఈ ప్రక్రియలో కేవలం నోటీసుల ప్రింటింగ్?కే పరిమితం అయ్యారు. ఓటర్లకు కావాల్సిన పత్రాలను ఏదో విధంగా సర్దుబాటు చేయాలని ఏఈఆర్వోలు, బీఎల్వో సూపర్‌వైజర్లుకు ఈఆర్వోలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇది ఖర్చుతో కూడిన వ్యవహారం కావడంతో వీరు కూడా ఎక్కువగా పట్టించుకోవడం లేదు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన గ్రామ, వార్డు సభల్లో అందుకు సంబంధించిన ఫారాలు లేవని, మీసేవా లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అక్కడి అధికారులు పేర్కొనడం గమనార్హం.

6, 7, 8 ఫారాలు అందుబాటులో లేకపోవడంపై పలు రాజకీయ పార్టీలు సైతం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇటీవల ఓ జిల్లా పరిధిలో ఫారాలు 6, 7, 8 ప్రత్యేకంగా ప్రింటింగ్ చేయడం లేదని, ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లలో తీసుకోవాలని ఓటర్లకు చెప్పాలని స్థానిక ఎమ్మార్వోలకు అనధికారిక ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. దీంతో ఆ జిల్లా పరిధిలో ఎక్కడా వీటికి సంబంధించిన అప్లికేషన్ పేపర్లను అందించడం లేదు. సర్?లో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ, సర్వే సమయంలో తమ జిల్లా పరిధిలో అక్కడక్కడ మాత్రమే 10 నుంచి 20 మధ్య ఫారం-6ను అందించారని, అవి కూడా ఏమాత్రం సరిపోవని కొంతమంది బీఎల్వోలు అంటున్నారు. ఫారం-6, 7తో పాటు డిక్లరేషన్ పత్రాలు కూడా అవసరం అవుతాయని, అవి కూడా ఎక్కడా అందుబాటులో లేవని చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్(క్యూర్) పరిధిలో వీటి అవసరం మరింత ఎక్కువగా ఉండనుంది.

### కొత్తగా నమోదు చేసుకోవాలన్నా

ఈ ఏడాది అక్టోబరు 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటరుగా రిజిస్టర్? కావడానికి అవకాశం ఉంది. ఇటీవల విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాలో 73.39 లక్షల మంది ఏఎస్‌డీడీ (చిరునామాలో లేకపోవడం, నకిలీ, వలస వెళ్లడం, మృతి చెందడం) ఓటర్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. ఎక్కడైనా ఈ ఓటర్లను పొరపాటున తొలగిస్తే మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.

చాలా చోట్ల ఎన్యూమరేషన్ పేపర్లను పంపిణీ చేయకుండానే ఆ ఓటర్లను నేరుగా ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చారు. కనీసం మళ్లీ కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం-6తో డిక్లరేషన్ పత్రాలు అందుబాటులో లేకపోతే ఎలా? అనే ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. పలువురు ఓటర్లకు గతంలో నివాసం ఉన్నచోటనే ఎన్యూమరేషన్ పత్రాలు అందించడంతో అక్కడే పత్రాలను పూర్తి చేసి ఇచ్చారు. వారు ప్రస్తుతం నివాసం ఉంటున్న అడ్రస్‌కు మార్చుకోవాలంటే ఫారం-8 అవసరం. అలాగే పేర్లలో ఏ చిన్న అక్షర దోషాలు ఉన్నా సరి చేసుకోవాలన్నా ఇదే పత్రం కావాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ పత్రాలు కూడా ఎక్కడా అందుబాటులో ఉండటం లేదు. ఓటర్ల ముసాయిదా జాబితాలో అనుమానం ఉన్న ఓటర్లను తొలగించాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా ఫారం-7 తప్పనిసరిగా ఉండాలి.

# సంపాదకీయం

## ఒకే ప్రపంచం.. ఒకే మానవత్వం

అమెరికా పర్యటనలో ఉన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూయార్క్‌లో జరిగిన మల్టీ-ఫెయిత్ డైలాగ్‌లో హిందూ?ముస్లిం సంబంధాలు, హిందుత్వ భావనపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఏ హిందువు భావించినా.. అతను హిందువుగా మిగలడంటూ పేర్కొన్నారు.. అమెరికాలోని న్యూయార్క్‌లో గల ప్రతిష్టాత్మక మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో 'అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్' ఆధ్వర్యంలో ఆగస్టు 29న విశ్వ ఏకత్వ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ కీలక ప్రసంగం చేశారు.నం అమెరికా గురించి మాట్లాడేటప్పుడు 'బహుళత్వం అనే పదాన్ని ఎక్కువగా వింటాం. కానీ, భారత్ గురించి చర్చించేటప్పుడు 'భిన్నత్వంలో ఏకత్వం' అనే పదం గుర్తుకువస్తుంది. భారత్‌ను ఒక భౌగోళిక ప్రాంతంగా మాత్రమే చూడలేం. ఈ భిన్నత్వం, ఐక్యత రెండూ భారతీయ డిఎన్ఏలోనే భాగమయ్యాయి. ఈ విశ్వంలో ప్రతి దేశానికి ఒక ప్రత్యేకమైన లక్ష్యముంటుంది" అని పేర్కొన్నారు.స్వామి వివేకానంద మాటలను గుర్తుచేస్తూ.. జగత్తుకు ఐక్యతా సందేశాన్ని అందించడం, ఆ సూత్రాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే భారత్ అసలు లక్ష్యమని ఆయన అన్నారు. "మనమంతా ఒక్కటే. వైవిధ్యం అనేది మన ఏకత్వానికి ఒక అలంకారం వంటిది. అందుకే వైవిధ్యాన్ని గౌరవించాలి, అంగీకరించాలి, జరుపుకోవాలి" అని పిలుపునిచ్చారు.రాక్షస ప్రవృత్తిమా మాట వింటేనే రక్షణ కల్పిస్తాం" అని షరతులు విధించే ధోరణి. సంస్కృతంలో రక్షణను 'రక్ష' అంటారు. తమను లొంగదీసుకునే వారిని మాత్రమే రక్షించేవారు రాక్షసులు.ధర్మం అభిప్రాయాలు, ఉపయోగాలతో సంబంధం లేకుండా అందరినీ మానవులుగా చూస్తూ, సోదరభావంతో మెలగడమే నిజమైన మానవత్వం.అంతర్గతంగా ఉన్న ఏకత్వ భావనే ధర్మమని, అది అందరినీ ఏకం చేస్తుందే తప్ప విడదీయదని మోహన్ భగవత్ అన్నారు.ప్రకృతి మరియు సమాజం పట్ల మన బాధ్యతలను గుర్తుచేస్తూ.. "మనం తినే ఆహారం రైతుల శ్రమ వల్ల, వేసుకునే బట్టలు కార్మికుల కష్టం వల్ల వస్తున్నాయి. సమాజంలో ప్రతి ఒక్కరికీ మనం రుణపడి ఉన్నాం. అందుకే తిరిగి సమాజానికి సేవ చేయడం మన బాధ్యత" అని చెప్పారు. ప్రపంచంలో స్థిరపడిన భారతీయులు తమ కర్మభూమి పట్ల విధేయతతో ఉంటూనే, జన్మభూమి విలువలను పాటించాలని ఆకాంక్షించారు.మోహన్ భాగవత్ ప్రసంగానికి ముందు, ప్రపంచవ్యాప్తంగా 30 దేశాల నుండి విచ్చేసిన 180 మంది మత నాయకులు ఒక ప్రతిజ్ఞను స్వీకరించారు. 'వన్ వరల్డ్ ? వన్ హ్యూమానిటీ' (ఒకే ప్రపంచం ? ఒకే మానవత్వం) పేరిట 5 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. మతం పేరుతో ద్వేషం, హింసను ప్రేరేపించడాన్ని ప్రపంచ మత నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. అంతర్జాతీయ సదస్సులో 39 రాష్ట్రాలు, 850 అమెరికన్ నగరాలు, 29 దేశాలకు చెందిన దాదాపు 6,000 మంది ప్రతినిధులు, 250 ఆధ్యాత్మిక-సామాజిక సంస్థలు భాగస్వామ్యమయ్యాయి. భాగవత్ అన్నారుకొంతమంది ముస్లింలు నాతో మాట్లాడుతూ ఆరెస్సెస్ అంటున్న హిందూ దేశం అంటే ఏంటి? ముస్లింలను దేశం నుంచి తరిమేయడమేనా అని అడిగారు. దానికి నేను 'అలా చేయడం హిందూత్వ కాదు. భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఎవరైనా హిందువు భావిస్తే అతను హిందువు కాదని చెప్పాను" అని ఆయన వివరించారు."మనం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని చెప్పినప్పుడు అందరికీ బహుళత్వం గుర్తుకొస్తుంది. అలాగే భారత్ అని చెప్పినప్పుడు భిన్నత్వంలో ఏకత్వం గుర్తుకొస్తుంది" అని భాగవత్ తన ప్రసంగంలో చెప్పారు.అన్ని మతాలు అంతిమంగా దైవాన్వేషణకే దారితీస్తాయని హిందూ సంప్రదాయం చెబుతోందని భాగవత్ అన్నారు. ఇతరచోట్ల రక్షణ లభించని వివిధ మతాల ప్రజలకు భారతదేశం ఎప్పటి నుంచో ఆశ్రయం కల్పిస్తోందని ఆయన చెప్పారు.అయితే, వర్గాల మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటంలో గతం'వారసత్వం' పాత్ర పోషించిందని ఆయన అన్నారు.భిన్నత్వం ఉన్నప్పటికీ అందరిలో ఒక మౌలికమైన ఐక్యత ఉందనే భావనను సమాజానికి తెలియజేయడం ఆర్ఎస్ఎస్ బాధ్యత అని ఆయన అన్నారు."మనం విధానాలను ప్రభావితం చేయాలనుకుంటున్నాం. యుద్ధాలను ఆపాలనుకుంటున్నాం. అందుకే మనం రాజకీయాలను ప్రభావితం చేయాలనుకుంటున్నాం. కానీ మనం రాజకీయాలు చేయలేం. రాజకీయాలు స్వార్థపు ఆటగా మారాయి. 'నేను నాది' ఉన్నచోట పరిష్కారం లేదు. 'మనం మనది' అనుకుంటేనే పరిష్కారం సాధ్యం" అని భాగవత్ చెప్పారు.హరియాణా గగనతలంపై 1996లో సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం, కజకిస్తాన్ ఎయిర్‌లైన్స్ విమానం ఢీకొన్న ఘటనను భాగవత్ గుర్తుచేసుకున్నారు. ఆ ప్రమాద స్థలానికి మొదటగా చేరుకున్న వారిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కూడా ఉన్నారని, గాయపడిన వారికి వారు సాయం చేశారని చెప్పారు."అతను ముస్లిం అని మేం అనుకోలేదు. మేం రాజకీయాల్లో ఉండిఉంటే, బహుశా ఇది చేయలేకపోయే వాళ్లం" అని ఆయన అన్నారు."తప్పుడు కథనాల వల్ల అపోహలు ఏర్పడతాయి. కానీ మీరు మా మధ్యకు వచ్చి మమ్మల్ని దగ్గరగా చూస్తే, ఈ అపోహలన్నీ ఒక్క రోజులోనే తొలగిపోతాయి" అని భాగవత్ చెప్పారు.ఈ సమావేశానికి నైజీరియాలోని ప్రముఖ క్యాథలిక్ మతగురువు 1994 నుండి 2019 వరకు అబుజా ఆర్చ్‌బిషప్‌గా పనిచేసిన కార్డినల్ జాన్ ఒలోరున్‌ఫెమి ఒనైయెకాన్ కూడా హాజరయ్యారు.గతపు 'వారసత్వం' గురించి ప్రస్తావించిన ఒనైయెకాన్, ఆఫ్రికాలో మతపరమైన సంఘర్షణలకు గల కారణాలలో ఒకటి మతమార్పిడి, ఆధిపత్యం కోసం ఇస్లాం - క్రైస్తవ మతాల మధ్య జరిగిన చారిత్రక పోటీ అని అన్నారు.మనం గత వారసత్వాన్ని మోస్తున్నాము. దానిని వదిలేయాలి" అని ఆయన చెప్పారు.ఆఫ్రికాలో రెండు మతాలు విస్తరిస్తున్నప్పుడు తన కుటుంబంలో కొందరు క్రైస్తవులుగా మరికొందరు ముస్లింలుగా మారారని ఆయన గుర్తు చేశారు."మతమార్పిడి, ఆధిపత్యం కోసం ఇస్లాం, క్రైస్తవ మతాలు ఆఫ్రికాలోకి పోటీగా వచ్చాయి. ఆ వైరం ఇంకా ముగియలేదు" ఒనైయెకాన్ అన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం

# @ 125 చదువుల తల్లికి గోపురం

సెప్టెంబర్ 1కి శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయానికి 125 ఏండ్లు

తెలుగు భాషాభిమాని, పుస్తక ప్రియుడు, మునగాల జమీందారు రాజానాయని వెంకట రంగారావు. ఆయనకు ఎనలేని సహకారం అందించిన కొమర్రాజు లక్ష్మణరావు, రావిచెట్టు రంగారావు, మైలవరపు నరసింహశాస్త్రి, ఆదిపూడి సోమనాథరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ స్థాపకుల్లో ముఖ్యులు. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయాన్ని ఒక ఉదాత్తమైన ఆశయసిద్ధి కోసం స్థాపించారు. దీని స్థాపన ఆనాడు చారిత్రక అవసరం. ఆ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని తెలుగుభాషా తల్లి ముద్దుబిడ్డలైన పై ప్రముఖులు 1901లో భాషా నిలయాన్ని స్థాపించారు.



హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ జిల్లాల్లో 90% కంటే అధికుల మాతృభాష తెలుగు. అయినా అధికార భాషగా ఉర్దూ వారి నెత్తిమీద రుద్దారు. ఆ రోజుల్లో హైదరాబాద్ రాజ్యమంతటా ఉన్న పాఠశాలలు పదుల సంఖ్యలో ఉంటే మహా ఎక్కువ. ఇక కళాశాలలు వేళ్లమీద లెక్కపెట్టలిగినన్ని కూడా లేవు. అందువల్ల అతి కొద్దిమంది మాత్రమే చదువుకొనలిగే వారు. వారు కూడా ఉర్దూ మాధ్యమంలోనే చదవాలి. తెలుగు ఎక్కడాలేదు. అలాంటి దయనీయమైన స్థితిలో ఉన్న తెలుగుభాష వికాసానికి ప్రాచుర్యానికి వెంటనే చర్యలు చేపట్టకపోతే, తెలుగు మృతభాషగా మారే ప్రమాదం మెండుగా ఉండేది. కాకతీయుల కాలంలో, శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఉజ్వలంగా వెలిగిన తెలుగు మరుగున పడకుండా పునరుద్దీపన చేయడం ఆనాడు చారిత్రక అవసరం. అందువల్ల తెలుగుభాషకు మృత సంజీవినిగా, పట్టుగొమ్మగా భాషానిలయం వెలిసింది. ఆనాటి యువతకు మాతృభాష పట్ల మక్కువ పెంచింది. వారికి అన్ని విభాగాలకు చెందిన అనేక పుస్తకాలు అందుబాటులో ఉంచి వారిలో భాష పట్ల మమకారం, గౌరవం పెంచింది. వారి భాషా జ్ఞానతృష్ణను తీర్చి తెలుగును సజీవంగా ఉంచింది. భాషా నిలయం స్థాపించి శతాబ్దం దాటింది. అయినా నేడు తెలుగుభాష దుస్థితి ఆనాటిలాగే ఉన్నది. తెలుగు నేర్చుకోవడానికి అవకాశం లేని కాలం నుంచి, తెలుగు నేర్చుకోవడానికి అవసరం లేని కాలానికి వచ్చాం. ఇది అతిశయోక్తి అనిపించవచ్చు. కానీ సత్యదూరం కాదు. తెలుగు మాధ్యమాలు కరువైన ఈ రోజుల్లో తెలుగు భాష భవిష్యత్తును తలుచుకుంటే భయం వేస్తున్నది. మహోన్నతమైన సాహిత్యం ఉన్న సుసంపన్నమైన తెలుగుభాష పతనం తలుచుకుంటే ఆపుకున్నా ఆగని దుఃఖం ముంచుకువస్తున్నది.

ఇలాంటి గడ్డుకాలంలో కూడా శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం భాషామతల్లి సేవలో ముందుండి తరిస్తున్నది. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం పేరును కృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంగా మార్చారు. ఒకవిధంగా చెప్పాలంటే ఆనాటికంటే ఇప్పుడే భాషానిలయం ఆవశ్యకత అధికమయ్యింది. పుస్తక పఠనం మీద ఆసక్తి ఉన్న వారికి మాత్రమేగాక, ఎంతోమంది కవులు, రచయితల అవసరాలు తీర్చి, వారిలో నూతనోత్సాహం నింపి వారి సృజనాత్మకతను పెంచి పోషిస్తున్నది. తెలుగులో సాహిత్య ప్రక్రియలను సజీవంగా ఉంచడానికి మహత్తర కృషి చేస్తున్నది. పై విషయం నిరూపించడానికి మరెక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు. ఇక్కడ నా స్వీయ అనుభవాన్నే క్లుప్తంగా చెప్తాను. నేను ఇప్పటిదాకా 17 నవలలు రాసాను. ఇందులో మలని బత్తి, రుద్రమదేవి, మహామంత్రి మాదన్న, ప్రజాజ్యోతి పాపన్న, కొమరం భీం, ప్రతాపరుద్రుడు లాంటి చారిత్రక నవలలు ఉన్నాయి. చారిత్రక నవలకు పునాది పరిశోధన. ఈ పరిశీలనలో భాగంగా అనేక పురాతన నవీన గ్రంథాలను అధ్యయనం చేయాలి. అలా చదివితేనే చారిత్రక నవల చరిత్రకు దగ్గరగా వస్తుంది. ఈ క్రమంలో నాకు కావలసిన పుస్తక సేకరణలో భాగంగా అనేక గ్రంథాలయాలు తిరిగాను. కొన్ని పుస్తకాలు మాత్రమే దొరికాయి. మరెన్నో దొరకలేదు. నేను నిరాశకి లోనయ్యాను. ఇక నా నవల ముందుకు సాగదని అనుకున్నాను. ఎడారిలో ఒయాసిస్సులా నాకు కనిపించింది శ్రీకృష్ణదేవరాయాంధ్ర తెలుగు భాషానిలయం. అక్కడ నాకు కావాల్సిన చాలా పుస్తకాలు లభించాయి. నా చారిత్రక నవలలు పూర్తయ్యాయి. అంటే, దానికి భాషానిలయమే కారణం. కాకతీయుల గురించి అనేక పుస్తకాలకు నిలయం ఈ భాషానిలయం. రుద్రమదేవి, మహామంత్రి మాదన్న, ప్రతాపరుద్రుడు లాంటి నవలలు విద్వాంసుల, విజ్ఞుల ప్రశంసలు అందుకున్నాయంటే భాషానిలయంలో నేను చదివిన పుస్తకాలే కారణం. ఆ పుస్తకాల వల్ల నా నవలలను చారిత్రక వాస్తవాలకు దగ్గరగా తీర్చిదిద్దలిగాను. ఒక విధంగా చెప్పాలంటే నా నవలలో అథారిటీ రావడానికి శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయమే ముమ్మాటికీ కారణం. ఈ భాషానిలయం భవిష్యత్తులో ఎంతోమంది పాఠకులు, కవులు, రచయితలకు కల్పవృక్షంలా నిలుస్తుందని నా ప్రగాఢ విశ్వాసం.

# తెలంగాణ పలుకు.. తేనెలొలుకు!

తెలంగాణ భాష, యాస, అందులోని పలుకుబడులు మన ప్రాంత సంస్కృతికి, చారిత్రక వైభవానికి, ప్రజల జీవన విధానానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయి. శతాబ్దాల కాలంగా వివిధ రాచరికాల పాలన, ముఖ్యంగా నిజాం నవాబుల పాలన ప్రభావం వల్ల తెలంగాణ తెలుగు భాషలో ఉర్దూ, పర్షియన్, మరాఠీ, కన్నడ పదాలు సహజంగా కలిసిపోయి, ఒక విలక్షణమైన రూపాన్ని సంతరించుకున్నాయి. మన తెలంగాణ భాష కేవలం ఒక సంభాషణ మాధ్యమం మాత్రమే కాదు; అది శ్రమజీవుల స్వేదం, ఉనికి, మట్టి వాసన, ఆత్మీయతల కలయిక. తెలంగాణ పలుకుబడుల్లో నిష్కల్మషత్వం తొణికిసలాడుతుంది. ఇక్కడి సామెతలు, పొడుపు కథలు, జాతీయాలు నిత్య జీవితంలోని కష్టసుఖాలను హాస్యాన్ని, వ్యంగాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ తర్వాత నుంచి కాళోజీ జయంతి రోజైన సెప్టెంబర్ 9న యేటా తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం.ప్రపంచ పటాలు పరిశీలించండి



తెలంగాణ రాష్ట్ర సాధనలో భాష ఒక కీలక పాత్ర పోషించింది. ఉద్యమ సందర్భంగా అచ్చమైన తెలంగాణ పలుకుబడిలో కేసీఆర్ చేసిన ప్రసంగాలు తెలంగాణ సమాజాన్ని ఉత్తేజపరిచాయి. సీమాంధ్ర పాలకుల హయాంలో తెలంగాణ పలుకుబడిలో ఎవరైనా మాట్లాడడానికి వెనుకా ముందు ఆడేవారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ భాషను ఆయుధంగా చేసుకుని కేసీఆర్ ఉద్యమాన్ని నడిపారు. అచ్చమైన తెలంగాణ భాషలో సాగే కేసీఆర్ ప్రసంగాలు తెలంగాణ ప్రజలను కట్టిపడేశాయి. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధానంగా ఈ మూడు అంశాలపై ఇక్కడి ప్రజలు ఉద్యమించారు. ఈ మూడే కాదు, తెలంగాణ ఉద్యమానికి బలమైన సాంస్కృతిక కోణం కూడా ఉన్నది. అనేక ప్రత్యేకతలను సొంతం చేసుకున్న తెలంగాణ భాషకు, సాంప్రదాయాలకు సరైన గుర్తింపు లభించడం లేదన్న ఆవేదన దానిలో కలగలిసింది. ప్రత్యేక రాష్ట్రం కోసం సాగిన ఉద్యమంలో తెలంగాణ భాష నిర్వహించిన పాత్ర ప్రత్యేకమైంది.

తెలంగాణ భాషలో ఎంతో అర్థవంతమైన పదాలు కనిపిస్తాయి. ఉదాహరణకు మేర అనే పదం. ఇతర ప్రాంతాల వారు దర్జీ అంటారు. ఇది ఉర్దూ నుంచి వచ్చింది. వాస్తవానికి తెలంగాణలో వాడే మేర పదాన్ని పరిశీలిస్తే పొలిమేర, ఆ మేరకు, ఈ మేరకు అనే మౌఖిక ప్రయోగాలు ఉన్నాయి.

మేర అంటే హద్దులని అర్థం. మేరవారు గుడ్డల్ని కత్తిరించి కుట్టేది వ్యక్తి మేరను బట్టే కదా. ఇది అసలు సిసలు తెలుగు పదం. సోయి, సోయిలేదు, సోయిసుద్ది, సోయిసెప్పటం లాంటివన్నీ తెలుగు పదాలు. తెలంగాణ భాషలో అచ్చమైన తెలుగు పోకడలు చాలా ఉన్నాయి. తెలంగాణ తెలుగులో ఉర్దూ పదాలు అలయ్ బలయ్ కలగలిసిపోవటం కూడా గొప్ప విశేషం. తెలంగాణ తెలుగులో పెద్దపెద్ద సమాసాలు, సంస్కృత పదభూయిష్టమైన తీరుతెన్నులు బహుతక్కువ. నలిమెల భాస్కర్ 'తెలంగాణ పదకోశం'లో అనేక పదాల కూర్పు జరిగింది. తెలంగాణ పద సౌందర్యాన్ని ఆయన పట్టివ్వగలిగారు. 'ఏ భాషకైనా జవజీవాలు జాతీయాలు, సామెతలే.

తెలంగాణ వాసుల పలుకు పలుకులో నుడికారం ఉంటుంది. చల్లగా ఉండేది చల్ల (మజ్జిగ), ఎర్రగా ఉండేది ఎర్ర (వానపాము), లాగుతూనే వేసుకునేది లాగు, అంగాన్ని కప్పి ఉంచేది అంగి, కంకుతూ తింటం గనుక కంకి'. ఇలాంటి మాటలెన్నో నలిమెల భాస్కర్ మనమందు ఉంచారు. అదేవిధంగా 'గుమ్మి' అనేది ప్రముఖ తెలంగాణ కథా రచయిత, నవలాకారుడైన డా.కాలువ మల్లయ్య రచించిన ఒక విశిష్టమైన పుస్తకం. ఈ పుస్తకం 'తెలంగాణ వాడుక భాష పలుకుబడులు' అనే అంశంపై రాసినది. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నిత్యం మాట్లాడే విలక్షణమైన పదాలు, సామెతలు, జాతీయాలు, మరుగున పడిపోతున్న పలుకుబడులను ఇందులో పొందుపరిచారు. 'గుమ్మి' అంటే తెలంగాణ పల్లెల్లో ధాన్యాన్ని దాచుకునే పెద్ద బుట్ట లేదా నిల్వ పాత్ర. పల్లె ప్రజల నోట పలికే అమూల్యమైన భాషా పదాలను భద్రపరిచే ఒక నిల్వ పాత్ర లాంటిది కాబట్టే ఈ పుస్తకానికి ఆయన 'గుమ్మి' అని పేరు పెట్టారు.

తెలంగాణ ప్రజల భాషలో ఎన్నో పలుకుబడులు నిత్యం తానం ఆడుతాయి. కొన్నింటిని పరిశీలిద్దాం.. ఆన గొట్టి ఎల్సినట్టు (లొల్లి లొల్లి గా ఉండి ఒక్కసారి నిశ్శబ్దం ఆవరిస్తే), సెర్లనీల్లు సెరెనుక వడ్డాయి (అంతా అయిపోయిందని తెలుపటానికి), ఎరుకైందా (నిజాన్ని తెలుపటానికి), ఎప్పటి సిప్ప ఎన్గల్లే (ఫలితం శూన్యం అయినందుకు), ఏం దెల్వని ఎల్లిపాయె గుర్గలేత్తె కరిగిపాయే (తెలిసే కూడా తెలియనట్లు నటిస్తే), కడ్డుగాడు (కఠినత్వాన్ని తెలుపడానికి), కనికట్టు (ఇంద్రజాలం), కట్రౌతు (కట్టటానికి ఉపయోగించే రాయి), గత్కుడు (తాగటానికి ఉబలాట పడితే), గల్మ (కడప), జప్పున, మెత్త, తంతె.. ఇలాంటివి అనేకం నిత్యజీవితంలో మనం వాడే పదజాలం.

తెలంగాణ పలుకుబడుల్లో తెలుగు భాష ప్రాచీన రూపాలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయి. ఉదా: తర్వాత అనే పదానికి అటెనక అని, స్పృహ అనే పదానికి సోయి అని వ్యవహరిస్తారు. ఇలాంటి మాటలు శబ్ద సౌందర్యాన్ని, భావ తీవ్రతను అద్భుతంగా వ్యక్తపరుస్తాయి. తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన నిజాం పాలన, దక్కని సంస్కృతి కారణంగా మన తెలంగాణ భాషలో చాలా ఉర్దూ, హిందీ పదాలు కలగలిసిపోయాయి. ఉదా: ఆసుపత్రిని -- దవాఖాన, అద్దెను -- కిరాయి, ఇంటి స్థలం -- జాగా వంటివి. ఇంకా అంగడి -- సంత. యాది -- జ్ఞాపకం, పెయ్యి -- శరీరం, పత్తా -- చిరునామా, సాలు -- సరిపోవడం, ఎతలు -- కష్టాలు, బువ్వ -- అన్నం, పోరి -- చిన్నపిల్ల, పోరగాడు -- చిన్నపిల్లోడు, తిర్రి -- పిచ్చి, పయిలం -- జాగ్రత్త వంటి పదాలు ఇక్కడి ప్రత్యేకతను తెలియజేస్తాయి.

# తుడుందెబ్బ ఆదివాసీ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ.




**ములుగు, ఆగష్టు 31,(నవగీతం)** నూగూరు వెంకటాపురం. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా. మైపతి అరుణ్ కుమార్ పిలుపు మేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో తుడుందెబ్బ రాష్ట్ర, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స చంటి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కరపత్రం పోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్త ఐటీడీఏ కేంద్రాలలో భారీ "ఆదివాసీ మార్చ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**మార్చ్ తేదీల వివరాలు.**

సెప్టెంబర్ 7 – ఏటూరు నాగారం, సెప్టెంబర్ 16 ఉట్నూర్, సెప్టెంబర్ 21 భద్రాచలం

సెప్టెంబర్ 28 – మన్ననూర్ మార్చ్ తేదీలను ప్రకటించారు.

అనంతరం డా. అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివాసీల మనుగడ దినదినగండంగా మారిందని, ఎన్ని ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించినా ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు.

50 ఏళ్లుగా ఆదివాసీల రిజర్వేషన్లను దోచుకుంటున్న లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించడం కోసం ప్రత్యేక కమిషన్ ను నియమించాలని, 5వ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలలో 29 శాఖల జీవోలను ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం ద్వారా ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ ద్వారానే ఉద్యోగ నియామక ప్రక్రియ, ప్రమోషన్లు, బదిలీలు చేయాలని, కానిస్టేబుల్ ఉద్యోగాలలో 75 శాతం ఏజెన్సీ వారికి కేటాయించాలని, ఏజెన్సీ డి ఎస్ సి ఏర్పాటు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరి వికాస్ బోర్లు వేయాలని, గోదావరి నదిపై కట్టిన తుపాకుల గూడెం, దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టుల నుండి ఆదివాసీ ప్రాంత రైతులకు సాగునీరు ఇవ్వాలని, బిటిపిఎస్,కెటిపిఎస్,బిపిఎల్,దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ, సింగరేణిలో ఆదివాసీల వాటా మరియు ఉద్యోగాల వాటా కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, మహిళా అధ్యక్షులు వట్టం సుభద్ర, ములుగు జిల్లా అధ్యక్షులు నల్లబోయిన లక్ష్మణరావు, ఏ ఎస్ యూ ములుగు జిల్లా అధ్యక్షులు కబాక లక్ష్మణ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, ఉపాధ్యక్షులు సోడే అనిల్ కుమార్, ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షులు పోడెం శోభన్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు పర్శిక గోపాల్, సీనియర్ నాయకులు పూనెం సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**






**జగిత్యాల, ఆగష్టు 31,(నవగీతం)** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. వై. ప్రసాద్ లతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 53 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజా భవన్ (హైదరాబాద్) ముఖ్య మంత్రి ప్రజావాణి, జగిత్యాల జిల్లా ప్రజావాణికి సంబంధించి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వచ్చే ప్రజావాణి వరకు పరిష్కరించాలని లేని యెడల దరఖాస్తుదారులకు తగిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

అనంతరం " నేత్రదానం – శ్రేష్ఠ దానం" కార్యక్రమంలో భాగంగా 41వ నేత్రదాన పక్షోత్సవాలు ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 25 వరకు నిర్వహించబడునని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం, జిల్లా పరిపాలన యంత్రాంగం తరపున నేత్రదానాన్ని ఒక సామాజిక ఉద్యమంగా మార్చాలని, మరణానంతరం మన నేత్రాలను దానం చేయడం ద్వారా చూపులేని ఇద్దరు వ్యక్తులు జీవితంలో వెలుగును నింపవచ్చని ఇది మనిషి చేయగల అత్యంత గొప్పదనం ఒకటి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిబద్ధతకు

# చిరునామాగా నిలిచిన వెంకటేశ్వర్లు గౌడ్

**ఏఎస్సైకి ఘన వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,**




**వనపర్తి :** కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్సై స్థాయికి ఎదిగిన వెంకటేశ్వర్లు గౌడ్ ప్రయాణం యువ పోలీసులకు స్ఫూర్తిదాయకం.విశ్రాంతి జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్ బెనిఫిట్స్ త్వరితగతిన అందజేయాలని అధికారులకు ఆదేశాలు.ప్రజాసేవను పరమావధిగా భావిస్తూ, క్రమశిక్షణను జీవిత సూత్రంగా చేసుకుని, పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ఏఎస్సై, వెంకటేశ్వర్లు గౌడ్, కి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి ×సునిత రెడ్డి, ఐపీఎస్.ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఎస్పీ వనపర్తి రూరల్ ఏ ఎస్సై, వెంకటేశ్వర్లు గౌడ్ వారి సతీమణి ని , పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అంద జేసి వారి విశిష్ట సేవలను కొనియాడారు.విధి ముగిసినా... సేవల స్ఫూర్తి చిరస్థాయిగా నిలుస్తాయని వెంకటేశ్వర్లు గౌడ్ సేవలు పోలీసు శాఖ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం అనేది కేవలం ఉపాధి కాదు... అది సమాజ భద్రత కోసం చేసే త్యాగయాత్ర. అలాంటి యాత్రను అత్యంత నిజాయితీతో, నిబద్ధతతో కొనసాగించిన అధికారులు వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ఏఎస్సై, వెంకటేశ్వర్లు గౌడ్ అని పేర్కొన్నారు. 1990లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించిన వెంకటేశ్వర్లు గౌడ్, తమ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్సై హోదాను అందుకోవడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శమని అన్నారు. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ , గద్వాల్, వనపర్తి తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సైతం ధైర్యసాహసాలతో సేవలందించి, తన సర్వీసు కాలమంతా ఎటువంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా విధులు నిర్వర్తించడం ఆయన నిష్కళంక సేవలకు నిదర్శనమని కొనియాడారు.కష్టపడి పనిచేసే వారిని చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. వెంకటేశ్వర్లు గౌడ్ సేవలు శాఖకు గర్వకారణం. ఆయన చూపిన విధి నిబద్ధత, ప్రజల పట్ల మానవీయ దృక్పథం, సహోద్యోగులతో స్నేహపూర్వక వైఖరి యువతరం పోలీసులకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని ఎస్పీ గారు పేర్కొన్నారు.పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక కొత్త అధ్యాయమని, ఉద్యోగ బాధ్యతల నుంచి విముక్తి పొందిన అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే జీపీఎఫ్, ఇన్సూరెన్స్, ఇతర పదవీ విరమణ ప్రయోజనాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే పదవీ విరమణ అనంతరం అందాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలు, బకాయిలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ,బాలాజీ నాయక్, పోలీసు కార్యాల యం ఏఓ, సునంద, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, హృషికేష్ తదితర అధికారులు, పదవి విరమణ పొందుతున్న అధికారులు

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ ను బహూకరించిన సర్పంచ్



**రాయికల్, ఆగస్టు 31(నవగీతం)** కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల పిల్లలకు త్రాగడానికి పరిశుభ్రమైన నీరు ఆరోగ్యానికి మంచిదని దాత గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశం అన్నారు.రూ.18000/- విలువ గలిగిన వాటర్ ప్యూరిఫైర్ ను పిల్లలు త్రాగడానికి కొరకు పాఠశాలకు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టిటి రాజకిశోర్ దాత గ్రామ సర్పంచ్ మల్లేశం ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప్ప సర్పంచ్ పుల్ల లత–మల్లేష్, వార్డసభ్యులు దయ్యాల మధుకర్, పుల్ల తిరుపతి ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టిటి రాజకిశోర్, ఉపాధ్యాయురాలు వోడ్నాల ప్రియాంక,దయ్యాల మంజుల, పుల్ల తిరుమల, మ్యాకల లావణ్య,దయ్యాల స్వరూప,పుల్ల రజిత, పుల్ల మంగ, శెట్టి అనుష్య, పుల్ల పద్మ, పుల్ల మహేశ్వరి, పుల్ల మనస,తుప్పతి గంగాజల గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు..

## ఇందిరమ్మ గృహ పథకంతో పేదవారి ఇంటి కలకు సహకారం



**రాయికల్ ,ఆగస్టు 31(నవగీతం):** రాయికల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశం సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ అనేది గొప్ప కార్యక్రమం జగిత్యాల నియోజకవర్గనికి 10 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయ్యే విదంగా కృషి చేస్తా..

**మొదటి విడత 3500**

2వ విడత 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి.

గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పండగ వాతావరణం నెలకొంది.

జగిత్యాల పట్టణానికి 4500 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేసిన కేసీఆర్ కి అదేవిదంగా మౌలిక సదుపాయాలు కల్పన కోసం 36 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు. రేవు దాటాక తెప్ప తగిలేసే రకం కాదు నేను.జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ రెండు చేకూర్చే విధంగా కృషి చేస్తున్నా ఒక్కో గ్రామానికి 20 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా దాదాపు 1 కోటి రూపాయల నిధులు వచ్చాయి. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఇండ్ల మంజూరు చేయలేక పోయాం అని అన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్య చర్యలు చేపట్టాలి

**కొడిమ్యాల ఎంపీడీఓ కు ప్రజావాణిలో వినతి**




**కొడిమ్యాల ఆగస్టు 31.(నవగీతం)** కొడిమ్యాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొడిమ్యాల గ్రామంలోని పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాచకొండ చెంద్రమోహన్ వినతిపత్రం సమర్పించారు.కొడిమ్యాల గ్రామంలోని 1వ వార్డు నుంచి 14వ వార్డు వరకు పలు ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, పిచ్చి పొదలు విపరీతంగా పెరిగి పారిశుధ్య సమస్యలు ఏర్పడుతున్నాయని వినతిలో పేర్కొన్నారు. దీంతో దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యూ, విషజ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రస్తుతం గ్రామ వార్డులలోని ప్రజలు విషజ్వరాలతో బాధ పడుతున్నారని తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పిచ్చి మొక్కలు, పొదలను తొలగించాలని కోరారు.అలాగే దోమల నివారణకు అవసరమైన మందును పిచికారీ చేయడంతో పాటు మురికి కాలువలు,నీరు నిలిచే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టి గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాచకొండ చంద్ర మోహన్ మాజీ వార్డు సభ్యులు, వినతిపత్రం ద్వారా తెలిపారు.

## విద్యార్థులకు ప్రభుత్వ చేయూత.ఉచిత యూనిఫాముల పంపిణీ

**చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యం: ఉపసర్పంచ్ సాయికుమార్**



**కొడిమ్యాల,ఆగస్టు 31(నవగీతం)** కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాముల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్ జీడిగే సాయికుమార్ హాజరై విద్యార్థులకు యూనిఫాములను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అందిస్తున్న ఉచిత యూనిఫాములను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్, గ్రామ ఐక్య సంఘం సీఏ తదితరులు పాల్గొన్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
మంగళవారం
1 సెప్టెంబర్ 2026

## రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించాలి



**భీమారం, ఆగస్టు 31,(నవగీతం):** భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల గిర్దవార్ కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు, కుల పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటు, ఇతరుల హక్కులను కూడా గౌరవించాలని సూచించారు.సమాజంలో కుల, మత, వర్గ, ఇతర వివక్షలకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన గౌరవం కల్పించేలా అందరూ కృషి చేయాలని తెలిపారు. సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయాన్ని కాపాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "అందరికీ సమాన హక్కులు -- అందరికీ సమాన గౌరవం" అనే స్ఫూర్తితో రాజ్యాంగ విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు.

## సెప్టెంబర్ 1 వ తేదీన ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటన

**జగిత్యాల, ఆగస్టు 31,(నవగీతం):** సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, ఐదుగురు సభ్యులు జిల్లాలో పర్యటించనున్నారు. చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణి కుంట్ల ప్రవీణ్ మంగళవారం మధ్యాహ్నం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుంటారు.ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

### కానిస్టేబుల్ బలవన్మరణం...

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రేమ విఫలమవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.వివరాల్లోకి వెళితే.. తిరుమలనగర్‌లో నివసించే నిభాష్ (25) పెట్లబుర్జులో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా అతను ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. పెళ్లి చేసుకోవాలని భావించిన నిభాష్‌కు యువతి కుటుంబ సభ్యుల నుంచి నిరాకరణ ఎదురైంది. వారు వారి పెళ్లికి అంగీకరించకపోవడంతో నిభాష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు.ఈ క్రమంలోనే రాత్రి తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే, ఆత్మహత్య చేసుకునే ముందు ఈ విషయాన్ని తన స్నేహితులకు వాట్సాప్ ద్వారా తెలియజేశాడు. ఉదయం అతని స్నేహితులు ఇంటికి వచ్చి చూడగా, నిభాష్ విగతజీవిగా వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రేమ వ్యవహారమే ఈ ఆత్మహత్యకు ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు

**క్షుద్రపూజల నెపంతో వ్యక్తి హత్య**

హైదరాబాద్ నగరంలో మరో ఘోరం వెలుగుచూసింది. క్షుద్రపూజలు చేస్తున్నాడనే అనుమానంతో 55 ఏళ్ల వ్యక్తిని దుండగులు కిరాతకంగా హత్య చేశారు. చంపాపేట పరిధిలోని గుండాల షా బాబా రోడ్డులో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడిని మెహబూబ్ అలీ సాహెబ్ అలియాస్ ఉమర్‌గా పోలీసులు గుర్తించారు.ఈ హత్యపై సమాచారం అందుకున్న ఫలక్‌నుమా పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు లోతైన దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సోమవారం పోస్టుమార్టం ప్రక్రియ ముగిసిన అనంతరం భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.ఈ ఘటనపై ఎంఐఎం నేతలు తీవ్రంగా స్పందించారు. మృతుడి సోదరుడిని, ఇతర కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ జావేద్ అలీ, సీఐలతో సమావేశమై చర్చించారు. ఈ హత్యలో ప్రమేయం ఉన్న నలుగురు నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా దర్యాప్తును పారదర్శకంగా చేపట్టాలని, సాక్షులకు రక్షణ కల్పించాలని కోరారు. నగరంలో పెరుగుతున్న నేరాల దృష్ట్యా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### బీజేపీ కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్ :** నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు యత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ నేతలు తమ ఆందోళనలో భాగంగా ఒక్కసారిగా బీజేపీ ఆఫీసు ముట్టడికి యత్నించారు. నిరసనలో భాగంగా కార్యకర్తలు కాంగ్రెస్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బీజేపీ ఆఫీస్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ ఆందోళనకారులు డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. ఆపై బీజేపీ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంటనే అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం మొదలై, తోపులాట జరగడంతో అక్కడ కొద్దిసేపు హైటెన్షన్ వాతావరణం ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కొందరు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

### ఉపాధి హామీ మొక్కల పంపిణీలో అక్రమ వసూళ్లపై విచారణ

**లబ్ధిదారులకు వసూలు చేసిన నగదు తిరిగి అందజేత**

**ఇకపై అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక**

**చింతపల్లి:** ఉపాధి హామీ పథకం కింద మొక్కల పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల నుంచి అక్రమంగా నగదు వసూలు చేశారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ పరిధిలోని చెరపల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.అక్రమ వసూళ్లపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏపీడీ. ఆర్ వెంకటరావు. ఏపీవో రాంప్రసాద్.ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. విచారణలో

## ఆదివాసి ఆడబిడ్డకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం.

గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర



**ములుగు, ఆగస్టు 31,(నవగీతం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావు పేట నియోజకవర్గానికి చెందిన ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి బిడ్డ ఊయిక శిరీషపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఉరి తీయాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. వాజేడు మండల కేంద్రంలో సోషల్ మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోనే ఆదివాసి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 వసంతాలు పూర్తి చేసుకున్న స్వతంత్ర దేశంలో ఒక ఆదివాసి మహిళకు స్వతంత్రంగా తిరిగే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ప్రజాపాలన పేరు చెప్పుకొని రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుతోంది తప్ప, ఈ ఘటనకు ప్రభుత్వం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. ఒక ఆదివాసి మహిళపై అత్యాచారం జరిగితే ఆదివాసి ప్రజాప్రతినిధులు ఇంతవరకు ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని సూటిగా ప్రశ్నించారు. గతంలో ప్రియాంకారెడ్డి ఘటనలో నిందితులను పోలీస్ అధికారి సజ్జనార్ ఎలాగైతే ఎన్ కౌంటర్ చేశారో, అలాగే ఆదివాసి బిడ్డపై అత్యాచారం చేసి చంపివేసిన షాన్ దుల్లాఖాన్ అనే మానవ మృగాన్ని కూడా ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం జరగబోయే నిరసన కార్యక్రమానికి ఆదివాసి ప్రజలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రాజుపేటలో మెగా రక్తదాన శిబిరం .

నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం





**ములుగు, ఆగస్టు 31.(నవగీతం)** ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట రైతు వేదికలో సోమవారం నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. శిబిరంలో ఏటూరునాగారం ప్రభుత్వ బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొని రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించారు. రక్తదాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు మంగపేట మండల శ్రేయద ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈయొక్క శిబిరం ఏర్పాటుకు తుమ్మల బెనర్జీ,కొమరం డాక్టర్ సుమతి మోహన్, బొప్పన జ్యోతి, యెల్లబోయిన రాకేష్ తదితరులు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నేస్తం సేవా ట్రస్ట్ ప్రతినిధి అమిర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ హాజరయ్యి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నేస్తం సేవా ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రేయద ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గొప్ప సమ్మారావు, ప్రధాన కార్యదర్శి చెంచయ్య, ఏటూరునాగారం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది నిర్మల, మురళి, వైష్ణవ్, అటెండర్ సంపత్, జై భీమ్ రామ్ మోహన్, మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు జానపట్ల జయరాజు, గద్దం ప్రశాంత్, ఉగ్గుమల్ల గణేష్, బోడ ప్రవీన్, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విదులలో నిర్లక్షంగా వ్యవహరించిన బిఎల్ ఓ పై చర్యలు తీసుకోవాలని వినతి




**రాయికల్ ఆగస్టు 31,(నవగీతం)** రాయికల్ మున్సిపాలిటీలోని 9 వ వార్డులో చేపట్టిన ఎస్ ఐ ఆర్ లో భాగంగా బిఎల్ ఓ కోయల్కర్ కవిత అనే ఆమె సార్ ప్రభుత్వం నుంచి వచ్చిన సార్ నోటీసులను పంపించకుండా ఆమె ఇంటి వద్దనే ఉంటూ ఫోన్ చేసి మీకు నోటీసులు వచ్చాయి తీసుకెళ్లండి లేకపోతే లేదు అంటూ నిర్లక్షంగా మాట్లాడుతున్నారు.నిన్న అనగా ఆదివారం రోజున ఆమె ఫోన్ చేయగా నేను వెళ్లి ఇంటి ముందు నిలబడ్డాము మీరు తర్వాత రండి మీకు ఓటు కావాలి అంటే రండి లేకుంటే లేదు మీ ఇష్టం అని సమాధానం చెప్పారు. దీనిపైన సూపర్వైజర్ కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశాను. అయితే సదరు బిఎల్ ఓ భర్త సోమవారం ఉదయం.ఇంటికి వచ్చి నోటీసులు ఇస్తూ మేమందరికి మా.బిఎల్ ఓ ఇంటి వద్దకే వచ్చి తీసుకవెళ్ళు అని చెప్తున్నాము. మీకు మాత్రమే ఇంటికి తీసుకువచ్చి నోటీసులు ఇచ్చానని బెదిరింపులకు పాల్పడినారు. సంబంధిత 9వ వార్డులో ఉన్న పోలింగ్ బూత్ నెంబర్ 30 గల బిఎల్ ఓ వీరు ఇంటి వద్ద ఉంటూ నోటీసులను ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న బిఎల్ ఓ పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కోరడమైనది.

## ఒకే కుటుంబంలో ఇద్దరు చిన్నారుల మృతి.

కుటుంబ సభ్యులను పరామర్శించిన పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.



**ములుగు,ఆగష్టు 31(నవగీతం):** ములుగు మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ లాల్ పల్లెలో ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు.ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు ఆయన కమలాపురం గ్రామం ఇందిరా కాలనీకి వెళ్లారు.ఇందిరా కాలనీకి చెందిన మాలోత్ యాకూబ్ నాయక్, స్వాతి దంపతుల ఇద్దరు కుమారులు వినయ్ (15), రాకేష్ (12) నీటి గుంటలో పడి మృతిచెందారు . ఈ విషయం తెలుసుకొని వారి నివాసానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లారు.మృతి చెందిన చిన్నారుల పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తల్లిదండ్రులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బేవర సత్యనారాయణ, గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు మిరియాల శైలజా రెడ్డి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యం. వెంకటేశ్వర్లు, అబ్బాస్ రాజు, భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి పద్య పఠన పోటీలు

**మల్లాపూర్,ఆగస్టు31,(నవగీతం)** సెప్టెంబర్ 8న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలో పద్య పఠన పోటీలు నిర్వహించబోతున్నామని తెలుగుభాషా పండితుల ఫోరం జిల్లా అధ్యక్షులు శేషగిరి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ మండల కేంద్రాలలో ఆరు, ఏడవ తరగతి విద్యార్థిలను జూనియర్ విభాగం గాను, 8 ,9 ,10 వ తరగతి విద్యార్థులను సీనియర్ విభాగంగాను విభజించి వారికి సెప్టెంబర్ 2న మండల స్థాయి పద్యపఠన పోటీలను నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీనియర్ విభాగంలో ఇద్దరిని, జూనియర్ విభాగంలో ఇద్దరు విద్యార్థులకు ప్రశంస పత్రం తో పాటు జ్ఞాపికను అందజేసి, వారిని జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సెప్టెంబర్ 2న మల్లాపూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగే పద్య పఠన పోటీలకు వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న తెలుగు భాషా పండితులు విద్యార్థులను పద్య పఠన పోటీలకు సన్నద్ధం చేసి తీసుకురావలసిందిగా కార్యక్రమ నిర్వాహకులు తెలుగు భాషా పండితుల ఫోరం మండల బాధ్యులు కామర్తి సత్యనారాయణ, హరికృష్ణ, నళినీ కుమార్ తెలియజేశారు.

## ఘనంగా సర్పంచ్ ఏం రాజు జన్మదిన వేడుకలు.




**ఇల్లంతకుంట, ఆగస్టు 31 (నవ గీతం)** మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా యువజన సంఘాల సభ్యులు గజమాలతో సర్పంచ్ ఏం రాజు ను సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల సర్పంచులు ,వివిధ పార్టీల నాయకులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

### రెవెన్యూ క్లినిక్కులతో సమస్యల సత్వర పరిష్కారం

**రాయచోటి** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా.సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ ఏ. వెంకటేష్, కెఆర్ఆర్సి ఎస్డిసి చంద్రశేఖర్ రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్వహించే ఐవిఆర్ఎస్ కాల్స్ నందు పాజిటివ్ పర్ఫార్మెన్స్ (సానుకూల పనితీరు) ప్రజల నుండి సేకరించే అభిప్రాయాలలో పురోగతి సాధించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన పనితీరుపై దృష్టి పెట్టి రాష్ట్రంలో జిల్లాను మెరుగైన స్థానంలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు.అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.మదనపల్లి మండలం అంగళ్లకు చెందిన గ్రామస్తులు.. గ్రామంలో 3000 ఇండ్లు ఉన్నాయని, హంద్రీనీవా కాలువ ద్వారా త్రాగునీటిని విడుదల చేయాలని, అలాగే తొంగవారిపల్లె, ఎగువ మల్లయ్య కొండకు వెళ్లడానికి కాలువపై బ్రిడ్జి నిర్మించాలని అర్జీ సమర్పించారు.పుంగనూరు మండలం నేటిగుట్టవారిపల్లె పంచాయతీ అరంకు పల్లెకు

# పసిడి ప్రియులకు షాక్..
# రూ.12,500 పెరిగిన గోల్డ్ రేటు!

బంగారం ధరలు ఊహకందని రీతిలో విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి ధరల్లో గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఆగస్టు 01న రూ.1,44,220 వద్ద ఉన్న గోల్డ్ రేటు, ఈ రోజుకు (ఆగస్టు 31) రూ.1,56,770 వద్దకు చేరింది. దీన్నిబట్టి చూస్తే.. నెల రోజుల్లో పసిడి ధరల్లో ఎంత మార్పు జరిగిందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ఈ నెల (ఆగస్టు) ప్రారంభంలో హైదరాబాద్, విజయవాడలలో రూ.1,44,220 వద్ద ఉన్న 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు, ఆగస్టు 31కి రూ.1,56,770 వద్దకు చేరింది. అంటే నెల రోజుల్లో రూ.12550 పెరిగిందన్నమాట. 22 క్యారెట్ల రేటు రూ.1,32,200 నుంచి రూ.1,43,700 (రూ.11,500 పెరిగింది) వద్దకు చేరింది. ఢిల్లీ కూడా బంగారం ధరలలో చాలా మార్పులు జరిగాయి. ఇక్కడ నెల ప్రారంభంలో రూ.1,32,350 వద్ద ఉన్న 22 క్యారెట్ల గోల్డ్ రేటు నేటికి రూ.1,43,700 (రూ.11350 పెరిగింది) వద్దకు చేరింది. 24 క్యారెట్ల రేటు రూ.1,44,370 నుంచి రూ.1,56,770 (రూ.12400 పెరిగింది) వద్దకు చేరింది. ఇక వెండి ధరల విషయానికి వస్తే.. కేజీ సిల్వర్ రేటు 30 రోజుల్లో రూ.2.35 లక్షల నుంచి రూ.2.60 లక్షలకు చేరింది. అంటే నెల రోజుల్లో 25000 రూపాయలు పెరిగింది. ఈ ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత




పరిస్థితులు చూస్తుంటే.. పెరిగే అవకాశం ఉందని స్పష్టంగా అర్థమైపోతుంది.

## బిజినెస్

### భారతీయ జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతం..
### ఆర్బీఐ అంచనాలకు మించి నమోదు




భారత జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) వృద్ధిరేటు అంచనాలను మించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి త్రైమాసికంలో జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది ఆర్బీఐ అంచనాలకంటే అధికం. ఆర్బీఐ 7 శాతం వృద్ధినే అంచనా వేయగా.. 7.8 శాతం వృద్ధి రేటు నమోదైంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో, తొలి త్రైమాసికం అయిన ఏప్రిల్-జూన్ నెలల్లో భారత జీడీపీ అంచనాల వివరాల్ని కేంద్రం సోమవారం వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా అసాధారణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఇండియా గణనీయమైన వృద్ధి సాధించిందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీడీపీ రూ.75.46 లక్షల కోట్లుగా ఉండగా.. ఈ ఏడాది రూ.81.36 లక్షల కోట్లు అంచనా వేసినట్లు తెలిపింది. ప్రస్తుత ధరల ప్రకారం జీడీపీ లేదా నామినల్ జీడీపీ అంచనా రూ.88.27 లక్షల కోట్లుగా ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఇదే మొదటి త్రైమాసికంలో జీడీపీ విలువ రూ.80 లక్షల కోట్లుగా నమోదైంది. దీంతో ఇప్పుడు 10.3 శాతం వృద్ధిని కనబర్చింది. గ్రాస్ వాల్యూ యాడెడ్ కూడా వృద్ధిని నమోదు చేసింది.

### నష్టాల్లో ముగిసిన సూచీలు..
### సెన్సెక్స్ 307 పాయింట్లు డౌన్

**ముంబయి:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు సూచీలపై మరోసారి ప్రభావం చూపాయి. అమెరికా- ఇరాన్ పరస్పరం దాడులకు దిగడం, క్రూడాయిల్ ధరలు మళ్లీ పెరగడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు నష్టపోయాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, రియల్టీ, మీడియా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 77,130.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,264.51) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,751.32 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 307.24 పాయింట్ల నష్టంతో 76,957.27 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 95.25 పాయింట్ల నష్టంతో 24,080.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 91.31 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,451 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఇంటర్నెట్ లేకున్నా.. యూపీఐ చెల్లింపులు

ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ప్రత్యేక సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇంటర్నెట్ లేకపోయినా వారు యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలుగా సర్వీస్‌ను ఆవిష్కరించింది. దీంతో 20 కోట్ల మందికి పైగా ఫీచర్ ఫోన్ వినియోగదారులు డిజిటల్ చెల్లింపులు చేసేందుకు వీలు కలగనుంది. 2జీ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాల్లో నమ్మకమైన లావాదేవీలు నిర్వహించేందుకు ఎస్‌ఎంఎస్ ఆధారిత వ్యవస్థను ఈ యూపీఐ123పే ఉపయోగించుకుంటుంది. ఈ సర్వీస్‌ను విస్తరించేందుకు నోకియా, హెచ్‌ఎండీ, లావా ఇంటర్నేషనల్, ఐటెల్ మొబైల్ సంస్థలతో ఫోన్‌పే భాగస్వామ్యం కుదుర్చుకుంది. ప్రీ బండిల్డ్‌గా.. అంటే ఫోన్ కొనుగోలు చేసేటప్పుడు ఫోన్‌తో పాటే వస్తుంది. ఏథర్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్.. రూ.లక్షకే 'కోణార్క్'
"స్మార్ట్‌ఫోన్‌లకే పరిమితమైన డిజిటల్ చెల్లింపులు 'ఖూ× 123ఖుఎ' సర్వీస్ ద్వారా దేశంలోని ప్రతి మూలకూ విస్తరిస్తాయి" అని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ అన్నారు. అందరికీ సమానస్థాయిలో సేవలు అందించే ఉద్దేశంతోనే దీనిని తీసుకొచ్చామన్నారు. దీనిద్వారా యూజర్లు వ్యక్తులకు, వ్యాపారులకు చెల్లింపులు చేయొచ్చని పేర్కొన్నారు. కెమెరా




కలిగిన ఫీచర్ ఫోన్ వినియోగదారులు స్కాన్ చేసి చెల్లింపులు చేయొచ్చు. కేవలం చెల్లింపులే కాకుండా బ్యాలెన్స్ తనిఖీ చేయడం, లావాదేవీ హిస్టరీ కూడా తెలుసుకోవచ్చు. తొలిసారి ఈ సదుపాయాన్ని వినియోగించే వారి కోసం ఏఐ హెల్ప్‌లైన్‌ను కూడా ఫోన్‌పే అందుబాటులోకి తెచ్చింది. ఇంగ్లిష్ సహా 12 భారతీయ భాషల్లో ఈ సేవల్ని వినియోగించాలో వివరిస్తుంది. భవిష్యత్‌లో బిల్లు పేమెట్లు, రీఛార్జీ వంటి సేవలనూ అందుబాటులోకి తెస్తామని ఫోన్‌పే తెలిపింది.

# మంధాన కెరీర్‌లో మరో మైలురాయి..
# అత్యధిక పరుగులతో రెండో ర్యాంక్..!

అంతర్జాతీయ క్రికెట్‌లో భారత ఓపెనర్ స్మృతి మంధాన( రికార్డుల మోత మోగిస్తోంది. మూడు ఫార్మాట్లలో కలిపి మూడొందలకు పైగా మ్యాచ్‌లు ఆడిన మంధాన.. అత్యధిక పరుగుల జాబితాలో రెండో ర్యాంక్ సాధించింది. మహిళల ఆసియాకప్ తొలి మ్యాచ్‌లో థాయ్‌లాండ్‌పై 19 పరుగులు చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్ న్యూజిలాండ్ దిగ్గజం సుజీ బేట్స్‌ను దాటేసింది. అంతర్జాతీయంగా మహిళల క్రికెట్‌లో 10,756 రన్స్‌తో మంధాన రెండో స్థానంలో నిలిచింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డుల హోరు కొనసాగుతోంది. ఈమధ్యే లార్డ్స్ టెస్టుతో మూడొందల అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన మంధాన.. అర్ధ శతకంతో చెలరేగింది. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన లార్డ్స్ మైదానంలో నిర్వహిస్తున్న మొట్టమొదటి మహిళల టెస్టులో తొలి ఫిఫ్టీ మంధాన నమోదు చేయడం విశేషం. మూడు ఫార్మాట్లలో అదరగొడుతున్న ఓపెనర్.. మరో రికార్డు పట్టేసింది. అంతర్జాతీయంగా అత్యధిక పరుగులు చేసిన రెండో మహిళగా అవతరించింది. దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో థాయ్‌లాండ్‌పై 19 రన్స్ చేసిన మంధాన.. సుజీ బేట్స్(న్యూజిలాండ్ మాజీ క్రికెటర్)ను వెనక్కి నెట్టేసింది. ప్రస్తుతం మంధాన ఖాతాలో10,756 పరుగులు ఉండగా.. భారత్‌కే చెందిన మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్10,868 రన్స్‌తో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటివరకూ 9 టెస్టుల్లో 788 పరుగులు, 120 వన్డేల్లో 5,411 రన్స్, 172 టీ20ల్లో 4,557 పరుగులు చేసిందీ మంధాన.

**వన్డేల్లో వెయ్యి పరుగులతో**




నిరుడు వన్డేల్లో వెయ్యి పరుగులతో చెలరేగిన మంధాన.. ఆస్ట్రేలియా దిగ్గజం బెలిండా క్లార్క్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టింది. ఆసీస్ వెటరన్ అయిన క్లార్క్ 1997లో 970 రన్స్‌తో చరిత్ర సృష్టించింది. అప్పటినుంచి .. దాదాపు 27 ఏళ్లుగా చెక్కు చెదరని రికార్డును మంధాన బ్రేక్ చేసింది. మొత్తంగా 18 ఇన్నింగ్స్‌ల్లో మంధాన 59.00 సగటుతో 1,062 పరుగులు సాధించింది. అంతేకాదు వన్డేల్లో ఒక ఏడాదిలో అత్యధిక పరుగుల రాణుల జాబితాలో మంధాన టాప్‌లో కొనసాగుతుండగా.. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్డ్ 2022లో 882 రన్స్‌తో మూడో స్థానంలో ఉంది. డెబ్బీ హాక్లే (న్యూజిలాండ్) 1997లో 880 రన్స్‌తో నాలుగో స్థానంలో నిలవగా.. 2016 లో ఆ దేశానికే చెందిన అమీ సటెర్‌వైటీ 853 పరుగులతో ఐదో స్థానం దక్కించుకుంది.

### ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యాన్ని వదులుకోం..
### శ్రీలంక క్రికెట్..!



మొట్టమొదటి మహిళల చాంపియన్స్ ట్రోఫీ వేదికపై అనిశ్చితి కొనసాగుతుంది. శ్రీలంక నుంచి టోర్నీని తరలించేందుకు ఐసీసీ సిద్ధమైన నేపథ్యంలో మరి ఎక్కడ నిర్వహిస్తారు? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిస్థితుల్లో లంక తాత్కాలిక ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ మాత్రం అరంగేట్రం సీజన్ ఆతిథ్య హక్కులను ఎట్టిపరిస్థితుల్లోనే వదులుకునేందుకు సిద్ధంగా లేమని అంటోంది.. ఎలాగైనా సరే ఈ మెగా ఈవెంట్‌ను తమ దేశంలో జరిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనుందీ కమిటీ. శ్రీలంక క్రికెట్‌పై అసంతృప్తితో మహిళల ఛాంపియన్స్ ట్రోఫీని వేరే దేశంలో నిర్వహించేందుకు ఐసీసీ ఆలోచిస్తోంది. వేదిక తరలింపు అంశం తెరపైకి రావడంతో అప్రమత్తమైంది లంక క్రికెట్. ఇది అరంగేట్రం సీజన్ కావడంతో ఎలాగైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాత్కాలిక ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ గట్టిగా ప్రయత్నిస్తోంది. అందుకోసం అత్యవసరంగా సంస్కరణలకు సిద్ధమవుతోంది. తాము ఐసీసీని ఒప్పించి మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ అరంభ సీజన్‌ను లంకలోనే జరిగేలా చూస్తామని మధ్యంతర కమిటీ చైర్మన్ ఎరాన్ విక్రమరత్నా తెలిపాడు. 'శ్రీలంక క్రికెట్‌లోని లోపాలను పునాది నుంచి సరి చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో మేము వెనక్కి తగ్గం. శ్రీలంక క్రికెట్‌లో ప్రభుత్వ జోక్యం చేసుకుంటున్న అంశాలను ఐసీసీ మా దృష్టికి తీసుకురాలేదు. కాబట్టి.. మేము తీసుకుంటున్న చర్యలను వివరించి.. మా దేశంలోనే టోర్నీ జరిపేలా ఐసీసీని ఒప్పిస్తాం' అని మధ్యంతర కమిటీ సభ్యుడు ప్రకాశ్ షఫ్టెర్ వెల్లడించాడు. ఇదే కమిటీలో సభ్యుడైన కుమార సంగక్కర(ఖబఝుతీఖు ఘుఅస్త్రుఝుఎఝుతీఖు) మాట్లాడుతూ.. ఐసీసీతో బలమైన అనుబంధం కొనసాగించాలని అభిప్రాయపడ్డాడు. 'శ్రీలంక క్రికెట్‌కు కొత్త రాజ్యాంగం తీసుకొస్తున్నాం. ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకుంటాం' అని సంగక్కర పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### మళ్లీ తెరపైకి 'ఇంప్యాక్ట్ రూల్'..
### ఫ్రాచైంజీల అభిప్రాయం కోరిన బీసీసీఐ.!




ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో హాట్‌టాపిక్ అయిన 'ఇంప్యాక్ట్ రూల్' మళ్లీ తెరపైకి వచ్చింది. మూడేళ్లుగా వివాదాస్పదంగా మారిన ఈ నియమంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి తాజాగా ఫ్రాంచైజీల అభిప్రాయం కోరింది. ప్రతి సీజన్‌లో ఈ నిబంధనను కొందరు ఆటగాళ్లు విమర్శిస్తుండగా.. మరికొందరు మద్దతిస్తున్నందున ఇంప్యాక్ట్‌పై తమతమ ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని తెలిపింది బీసీసీఐ. ఈ అంశంతో పాటు మరిన్ని విషయాలపై కూడా పది జట్ల యాజమాన్యం అభిప్రాయాలను కోరింది భారత బోర్డు. ఐపీఎల్‌లో ఆల్‌రౌండర్ల పాలిట శాపంలా మారిన ఇంప్యాక్ట్ నిబంధనపై బీసీసీఐ అభిప్రాయ సేకరణకు సిద్ధమైంది. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శుభ్‌మన్ గిల్ వంటి స్టార్లు ఈ నియమంపై వ్యతిరేకత వ్యక్తం చేసినందున.. మరో సీజన్‌లో దీన్ని ఉంచాలా? వద్దా? అనేదానిపై బీసీసీఐ ఆలోచిస్తోంది. ఈ క్రమంలోనే ఈ మెగా లీగ్‌కు ప్రత్యేక ఆకర్షణగా 2023లో ప్రవేశ పెట్టిన ఈ నియమంపై తమ నిర్ణయాన్ని తెలపాలని ఫ్రాంచైజీలను కోరింది బీసీసీఐ. అంతేకాదు ప్లేయర్లు.. మ్యాచ్ అధికారులు ప్రాంతం అంపైరింగ్, ప్రాక్టీస్ సెషన్.. ఆటకు అనువైన పరిస్థితులు.. వీటిపై కూడా ఫ్రాంచైజీల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోనుంది. ఆగస్టు 31, సోమవారం లోగా తమ స్పందన తెలియజేయాలని పది జట్లకు గడువు విధించింది బీసీసీఐ. ఫ్రాంచైజీల నుంచి అందిన రివ్యూలను బట్టి వచ్చే సీజన్‌లో అవసరమైన చర్యలు తీసుకోనుంది బోర్డు. అలానే 19వ సీజన్‌లో విమర్శలకు కేంద్రంగా మారిన ప్లేయర్లు, మ్యాచ్ అధికారుల ప్రాంతంలోకి ఇతరుల ప్రవేశంపై కూడా బీసీసీఐ కఠినమైన చర్యలు తీసుకోనుంది.

నవగీతం
తెలుగు దినపత్రిక
మంగళవారం
1 సెప్టెంబర్ 2026

# బాలయ్య కొత్త సినిమాకు రెండక్షరాల టైటిల్ ఫిక్స్ సెప్టెంబర్ 6న భారీ ప్రకటన



నందమూరి నటసింహం బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో 'వీరసింహారెడ్డి' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని అందించిన ఈ కాంబినేషన్ మరోసారి చేతులు కలపడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో మొదటి నుంచే ఉంది. బాలయ్య పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లిమ్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. తాజాగా ఈ మూవీకి సంబంధించి మేకర్స్ కీలక అప్డేట్ ఇచ్చారు. సినిమా అధికారిక టైటిల్‌తో పాటు థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను సెప్టెంబర్ 6న ప్రకటించనున్నట్లు వెల్లడించారు. దీంతో నందమూరి అభిమానుల్లో ఒక్కసారిగా ఆసక్తి పెరిగింది. కోసం ఇప్పటికే రెండు పవర్‌ఫుల్ టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్లు గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. (దాదా) అనే టైటిల్స్‌లో ఒకదాన్ని సినిమాకు ఖరారు చేసే అవకాశం ఉందని టాక్ వచ్చింది. బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు, గోపీచంద్ మలినేని మార్క్ యాక్షన్ ఎలిమెంట్స్‌కు ఈ రెండు టైటిల్స్ బాగా సెట్ అవుతాయని చిత్ర వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం 'దాదా' టైటిల్‌నే దాదాపుగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక క్లారిటీ మాత్రం సెప్టెంబర్ 6న రానుంది. ఆ రోజే టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించనుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. గోపీచంద్ మలినేని ఈసారి బాలయ్యను సరికొత్త యాక్షన్ అవతార్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తోంది.




## శ్రీవిష్ణు నుంచి మరో కొత్త సినిమా.. కామెడీకి దూరంగా ఎమోషనల్ కథతో వస్తున్న యంగ్ హీరో!

వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న యంగ్ హీరో శ్రీవిష్ణు మరో కొత్త సినిమాను ప్రకటించారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీవిష్ణు.. ఈసారి మాత్రం సరికొత్త ఎమోషనల్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ సమర్పణలో హారికా సూర్యదేవర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు సన్నీ సంజయ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. హారికా హాసిని ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత చినబాబు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ గ్లింప్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. చిన్నప్పటి నుంచి ఎన్నో కలలు కనే ఓ సాధారణ మధ్యతరగతి అబ్బాయి.. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, బాధ్యతల కారణంగా తన ఆశలను పక్కన పెట్టి సాధారణ జీవితాన్ని కొనసాగించే పరిస్థితిని ఇందులో చూపించినట్లు తెలుస్తోంది. మంచి కాలేజీలో చదవాలనే కోరిక ఉన్నా కుటుంబ పరిస్థితుల కారణంగా సాధారణ కాలేజీలో చదవడం.. జీవితంలో ఎన్నో సాధించాలని ఆశించినా కుటుంబ బాధ్యతల కోసం ఉద్యోగం చేయడం.. ఇలా ఎంతోమంది మిడిల్ క్లాస్ యువకుల జీవితాల్లో ఎదురయ్యే పరిస్థితులను ఈ సినిమాలో చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది. శ్రీవిష్ణు సినిమాలంటే సాధారణంగా కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు డిఫరెంట్ కాన్సెప్ట్‌లు గుర్తుకొస్తాయి.



# 'వేట' ఓ గ్రామీణ కథ

అశోక్ కోటిపల్లి దర్శకత్వంలో సందీప్ సరోజ్, సాత్విక జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'వేట'. ఈ మూవీకి సంబంధించిన పూజా కార్యక్రమం? సోమవారం(ఆగస్టు 31) ఘనంగా నిర్వహించారు. కొణిదెల నాగబాబు, కేఎస్ రవి కుమార్, వీఎన్ ఆదిత్య, మెహర్ రమేష్, సాయి రాజేష్, ఎస్‌కేఎన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సందీప్ మాట్లాడుతూ.. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో అందరికీ పరిచయం అయ్యాను. ఈ కొత్త సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన నాగబాబుకి ధన్యవాదాలు. 'వేట' అనేది చిరంజీవి సినిమా టైటిల్. ఇది ఓ గ్రామీణ కథ. ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని తెలిపారు. కాగా ఎస్ఆర్‌డీ ప్రొడక్షన్స్, ఈటీవీ విన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ సంగీతం అందిస్తున్నారు.




## పిల్లితో మొదలైన మిస్టరీ.. 'హతః' టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి పెంచిన కిరణ్ అబ్బవరం!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దాదాపు 50 మంది కొత్తవాళ్లతో తెరకెక్కిన విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ' తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన కిరణ్.. ఇప్పుడు తన బ్యానర్ నుంచి రెండో ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. ఈ కొత్త సినిమాకు 'హతః' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'హతః' టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను మేకర్స్ చాలా విభిన్నంగా రూపొందించారు. వీడియో ప్రారంభంలో ఒక చీకటి వాతావరణం కనిపించగా.. ఆ తర్వాత కెమెరా ఒక డార్క్ బాక్స్ వైపు జూమ్ అవుతుంది. ఆ బాక్స్‌లో ఒక పిల్లి కనిపిస్తుంది. చివర్లో 'హతః' అనే టైటిల్‌ను రివీల్ చేశారు. అయితే అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. "×ర్ ష్ట్రవ ఝ్ ఖశ్రీఅజవ శీతీ.." అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. పిల్లి బతికే ఉందా? లేదా? అనే ప్రశ్నతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు. సినిమా కథ, జానర్, పాత్రలు వంటి విషయాలను ప్రస్తుతానికి పూర్తిగా రహస్యంగా ఉంచారు. 'హతః' గురించి మేకర్స్ చెబుతున్న మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని తరహా కథతో ఈ సినిమా రూపొందుతోందట. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, కొత్త జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌తో పాటు గ్లింప్స్, క్యాప్షన్‌లోనూ మిస్టరీని కొనసాగించడంతో అసలు సినిమా ఏ జానర్‌కు చెందింది? కథ ఏంటి? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఒక్క పిల్లిని ప్రధానంగా చూపిస్తూ టైటిల్‌ను ప్రకటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. 'తిమ్మరాజుపల్లి టీవీ' తర్వాత కిరణ్ అబ్బవరం నిర్మాణంలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది.

## ఒక్క కథ కూడా ఎక్జయిటింగ్‌గా అనిపించలేదు.. రోమాంచకం బ్యూటీ అనంతిక సనిల్ కుమార్

టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో వస్తోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ రోమాంచకం. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. వేణుగోపాల్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో అనంతిక సనిల్ కుమార్, సుమంత్ ప్రభాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా అనంతిక సనిల్ కుమార్ ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.

రోమాంచకం సినిమా గురించి మాట్లాడుతూ.. 8 వసంతాలు తర్వాత నేను చాలా కథలు విన్నా. కానీ వాటిలో ఏవీ కూడా ఎక్జయిటింగ్‌గా అనిపించలేదు. అప్పుడే రోమాంచకం స్టోరీ నా దగ్గరకు వచ్చింది. ఇలాంటి స్క్రిప్ట్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నా. ఈ సినిమాలో సాదాసీదాగా కనిపించే అమ్మాయిగా నటించా. యూత్‌కు రోమాంచకం కనెక్ట్ అవుతుంది. ఈ సినిమాలో ప్రేమతోపాటు కామెడీ, సస్పెన్స్ ఎలిమెంట్స్ ఉంటాయంది. నేటి యువత జీవితాల్లో చోటుచేసుకుంటున్న సమకాలీన అంశాలను రోమాంచకరం ప్రతిబింబిస్తుంది. మా సినిమాను ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా వీక్షించవచ్చు. నాతో పోలిస్తే సుమంత్ ప్రభాస్ ఈ మూవీ కోసం చాలా వర్క్ షాప్స్‌లో పాల్గొన్నారు. ఆయన పాత్ర ఎంతో ఉత్సాహభరితంగా ఉంటుంది. మా మధ్య డైలాగ్స్ చాలా సహజంగా ఎక్కడా సాగదీసినట్టుగా అనిపించకుండా సాగుతాయని చెప్పుకొచ్చింది.



Printed Published, Owned by PEMBI MAHENDHAR Printed at Saketh Publications, 312. Trinetra Complex, Sangareddy, Telangana 502001. Published from 11-65/49, PEDDAMMAWADA, MALLAPUR, JAGITIAL, TELANGANA - 505331. PH: 9912484184. Email : navageetamnews@gmail.com PRGI.NO:TGTEL/26/A2002. EDITOR: PEMBI MAHENDHAR.